


నేటి దర్శిని తెలుగు దిన పత్రిక లో ప్రకటనల కోసం సంప్రదించగలరు.

సెల్ : 94920 33365



# నేటి దర్శిని

WWW.NETIDARSHINI.COM

RNI NO: TGTEL/25/A0471

తెలుగు దిన పత్రిక

సత్య శోధనే మా లక్ష్యం...



రిపోర్టర్లు కావలెను



జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి దర్శిని ఆహ్వానం పలుకుతుంది. తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

Contact Number 9059328777



రంగారెడ్డి బుధవారం 08-04-2026 సంపుటి: 01 సంచిక : 292 వెల: 2 రూ పేజీలు :08 సంపాదకులు: కట్ట హిమ పావని

Ranga Reddy Wednesday 08-04-2026 Volume :01 Issue: 292 RS: 2 Pages:08 Editor : Katta HimaPavani




# బెంగాల్‌పై కన్నేస్తే..పాక్ ముక్కలే

- 1971 నాటి చరిత్ర పునరావృతమవుతుంది..
- పాక్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలి:
- పాక్ రక్షణ మంత్రి ఖవాజా వ్యాఖ్యలకు రాజ్‌నాథ్ సింగ్ కౌంటర్
- భారత్ ఏమైనా దాడులకు పాల్పడితే.. కోల్‌కతానూ లక్ష్యంగా చేసుకుంటామని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ కవ్వింపులు
- కవ్వింపు చర్యలపై రక్షణ మంత్రి ఆగ్రహం.

న్యూఢిల్లీ ఏప్రిల్ 7 (నేటి దర్శిని)

పాకిస్థాన్‌కు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బెంగాల్‌పై కన్నేస్తే ఈసారి పాక్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలంటూ హెచ్చరికలు చేశారు. భవిష్యత్తులో భారత్ ఏమైనా దాడులకు పాల్పడితే.. కోల్‌కతానూ లక్ష్యంగా చేసుకుంటామని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల కవ్వింపులకు పాల్పడ్డారు. -మిగతా 2 లో




## వచ్చే మూడ్రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

- పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం
- వాతావరణ శాఖ వెల్లడి



హైదరాబాద్,

తెలుగు రాష్ట్రల్లో వచ్చే మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తాజా వివరాల ప్రకారం.. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర ప్రాంతాల్లో మేఘావృత వాతావరణంతో పాటు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. ఇక తెలంగాణలోనూ పలు జిల్లాల్లో వర్షాలు -మిగతా 2 లో




## ఇరాన్ నాగరికత అంతమైపోవడం ఖాయం

- ఇష్టం లేకపోయినా చర్యలు తప్పడం లేదు
- హర్మూజ్‌ను తెరవకపోతే విధ్వంసం తప్పదు
- మరోమారు ఘాటుగా హెచ్చరించిన ట్రంప్

వాషింగ్టన్

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇరాన్ నాగరికత మొత్తం నేటి రాత్రితో అంతమైపోతుందని అన్నారు. దానిని మళ్లీ ఎప్పటికీ పునరుద్ధరించలేరని 'ట్రూత్ సోషల్' వేదికగా పోస్టు పెట్టారు. ఇరాన్‌లో 47 ఏళ్లుగా ఉన్న అవినీతి, అరాచక పాలన అంతం కానుందని.. ప్రపంచ చరిత్రలో ఈ రాత్రి ఓ మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆ దేశాన్ని తుడిచిపెట్టడం నిజానికి తనకు ఇష్టం లేదని.. కానీ ఆ విధంగా చేయక తప్పట్లేదని పేర్కొన్నారు. అయితే, ఇరాన్‌లో కొత్త, తెలివైన నాయకత్వం వచ్చిందని, దాని వల్ల అద్భుతాలు జరిగే అవకాశం కూడా ఉందన్నారు.మరికొన్ని గంటల్లో ఇరాన్ హర్మూజ్‌ను తెరవకపోతే ఆ దేశంలోని ఇరాన్‌లో వంతెనలు, విద్యుత్ కేంద్రాలను లక్ష్యం -మిగతా 2 లో

# విజయన్, మోడీ మంచి మిత్రులు



## రాష్ట్ర యువతను మోసం చేస్తున్న పినరయ్

- కేరళ ప్రజల నుంచి నాకు ఫీడ్‌బ్యాక్ వచ్చింది.
- కేరళంలో ఇక ఎల్‌డిఎఫ్‌కు కాలం చెల్లింది
- పినరయి విజయన్ అంటే తనకు గౌరవం.. కానీ ఆయన ప్రభుత్వం అంటే తనకు నచ్చదు
- కేరళ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు

తిరువనంతపురం ఏప్రిల్ 7 (నేటి దర్శిని)

:కేరళ ప్రజలను పినరయి విజయన్ మోసం చేస్తున్నారని కేరళ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో తాను చర్చకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పినరయి విజయన్.. మోదీ నుంచి సూచనలు తీసుకుంటున్నారు. వారి మధ్య ఒప్పందం ఉంది. కేసుల నుంచి మోదీ ఆయనను రక్షిస్తున్నారు. రాష్ట్రంలో యువతను విజయన్ మోసం చేస్తున్నారు. కేరళ ప్రజల నుంచి నాకు ఫీడ్‌బ్యాక్ వచ్చింది. విజయన్‌కు కేసీఆర్ మంచి మిత్రుడు. కేసీఆర్ పాలన గురించి విజయన్ ప్రస్తావించారని రేవంత్ అన్నారు. -మిగతా 2 లో

## ఐదు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్ నిషేధం

- 9వ తేదీ నుంచి 29 వరకు అమలు
- ఉల్లంఘించిన వారికి రెండేళ్ల కఠిన కారాగారశిక్ష లేదా జరిమానా
- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన విడుదల





న్యూఢిల్లీ,

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎగ్జిట్ పోల్స్‌పై ఎన్నికల కమిషన్ నిషేధం విధించింది. ఏప్రిల్ 9వ తేదీ ఉదయం 7.00 గంటల నుండి ఏప్రిల్ 29వ తేదీ సాయంత్రం 6.30గంటల వరకు ఎగ్జిట్ పోల్స్ సర్వే నిర్వహించడం, వాటి ఫలితాలను వెల్లడించకూడదని -మిగతా 2 లో

## ఈ యేడు వర్షాలు అంతంత మాత్రమే

- సగటుకన్నా తక్కువ వర్షపాతం నమోదు
- వాతావరణ సంస్థ స్కైమెట్ వెల్లడి

2 లో



## రాబోయే 48 గంటలు బీ కేర్‌ఫుల్..

- ఇరాన్‌లో భారతీయులకు కేంద్రం అలర్ట్



2 లో

## పాకిస్తాన్‌లో 'స్మార్ట్ లాక్‌డౌన్'

- చమురు సంక్షోభంతో కీలక నిర్ణయం




2 లో

# ఆరు గ్యారెంటీలు 900 రోజులైనా ఏవీ

## పరిగిలో భూములు లాక్కునే యత్నం

- 6 గ్యారెంటీలు 100 రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.. 900 రోజులైనా ఎందుకు పూర్తి చేయలేదు
- రేవంత్ నువ్వు మళ్ళీ గెలవడం కాదు కదా ప్రతిపక్ష హోదా కూడా నీ పార్టీకి రాదు
- సిఎం రేవంత్‌పై విరుచుకుపడ్డ హరీష్ రావు
- పరిగి వెళుతున్న హరీష్ రావు తదితరుల అరెస్ట్
- శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు




హైదరాబాద్, ఏప్రిల్ 7 (నేటి దర్శిని)

:పరిగిలో భూముల లాక్కొని తన సోదరుడికి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు నిప్పులు చెరిగారు. 6 గ్యారెంటీలు 100 రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.. 900 రోజులైనా ఎందుకు పూర్తి చేయలేదంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మళ్లీ నిప్పులు చెరిగారు. మంగళవారం శంషాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ నువ్వు మళ్ళీ గెలవడం కాదు కదా ప్రతిపక్ష హోదా కూడా నీ పార్టీకి రాదని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ సింగిల్ డిజిట్‌కే పరిమితం -మిగతా 2 లో



## తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసింది

- కర్రెగుట్టల్లో స్వేచ్ఛగా తిరిగే వెసలుబాటు
- మావోయిస్టు అడ్డాలు అభివృద్ధి పరుగులు
- రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడి

ములుగు ఏప్రిల్ 7 (నేటి దర్శిని)

తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసిందని డిజిపి శివధర్ రెడ్డి అన్నారు. ఒకప్పుడు తుపాకుల మోతతో, అశాంతితో నిండిన తెలంగాణ అటవీ ప్రాంతాల్లో ఇప్పుడు శాంతి గీతం వినిపిస్తోంది. దశాబ్దాల కాలంగా మావోయిస్టులకు అడ్డాగా ఉన్న ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి పరుగులు తీస్తోంది. తెలంగాణలో మావోయిజం పూర్తిగా అంతరించిందని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. 'ఫేస్ టు ఫేస్' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, కర్రెగుట్టల వంటి మారుమూల ప్రాంతాల్లో మారుతున్న పరిస్థితులను వివరించారు. ఒకప్పుడు దట్టమైన అడవుల్లో సమాంతర ప్రభుత్వాన్ని నడిపిన మావోయిస్టుల ఉనికి ఇప్పుడు -మిగతా 2 లో

RNI NO: TGTEL/25/A0471 తెలుగు దిన పత్రిక

# బెంగాల్‌పై కన్నేస్తే..పాక్ ముక్కలే

మొదటి తరువాయి

కోల్‌కతాపై దాడి చేస్తామన్న పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటుగా స్పందించారు. ఇలాంటి రెచ్చగొట్టే ప్రకటనలను ఆయన చేయకుండా ఉండాల్సిందని, బెంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలుగా విడిపోతుందో భగవంతుడికే తెలియాలని అన్నారు. ఈ వ్యాఖ్యల పైనే తాజాగా రాజ్‌నాథ్ ఘాటుగా స్పందించారు. ఓ వార్తా సంస్థతో ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యల వల్లనే 55 ఏళ్ల క్రితం పాక్ రెండుగా విడిపోయిన విషయాన్ని గుర్తుచేశారు. 1971లో జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ నుంచి విడిపోయి బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా ఏర్పడింది. నాడు బంగ్లా విముక్తి పోరాటానికి భారత సైన్యం అండగా నిలిచింది. ఉద్రిక్తతలను పెంచే ప్రకటనలు చేయవద్దని ఇస్లామాబాద్‌ను ఆయన హెచ్చరించారు. వారు బెంగాల్‌పై కన్నేస్తే.. ఈసారి పాక్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలి అని వ్యాఖ్యానించారు. భారత్ భవిష్యత్తులో ఎలాంటి దుస్సాహసాలకు పాల్పడినా కోల్‌కతాపై దాడి చేస్తామని ఖవాజా ఆసిఫ్ గత శనివారంనాడు నోరుపారేసుకున్నారు. దీనిపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్ర మమతా బెనర్జీ, ఎంపీ అబిషేక్ బెనర్జీ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలకు దిగింది. కోల్‌కతాపై దాడి చేస్తామని బహిరంగంగా బెదిరించినా ఖవాజా ఆసిఫ్ ప్రకటలను ఖండించే ధైర్యం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షాకు లేకుండా పోయిందని అభిషేక్ బెనర్జీ విమర్శించారు. ఒక ఔన్సు ధైర్యం ఉన్నా కేంద్ర బలగాలకు, బీఎస్ఎఫ్, ఇండియన్ ఆర్మీకు పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి పట్టుకునేందుకు స్వేచ్ఛనివ్వాలని అన్నారు. మోదీ, అమిత్, రాజ్‌నాథ్ సింగ్‌కు ఆ సాహసం ఉందా? అని ప్రశ్నించారు. మమతా బెనర్జీ సైతం కోల్‌కతాపై దాడి చేస్తామన్న పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. భారత్ స్పందన తీవ్రంగా ఉంటుందని ఆయన ఎందుకు హెచ్చరించలేకపోతున్నారు? అని నిలదీశారు. ప్రధాని రాజీనామాకు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ తాజాగా స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# వచ్చే మూడ్రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

మొదటి తరువాయి

పడనున్నాయి. భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉండగా, సూర్యపేట, వరంగల్, జనగామ, సిద్దిపేట జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే సూచనలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉరుములు, మెరుపులు ఉన్న సమయంలో బహిరంగ ప్రదేశాల్లో తిరగకూడదని సూచించారు. రైతులు, ప్రయాణికులు సైతం వాతావరణ పరిస్థితులను గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.

పిడుగులు తాటి చెట్లు, విద్యుత్ స్తంభాల మీద ఎకువగా పడుతుంటాయి. కాబట్టి వర్షం పడుతున్న సమయంలో విద్యుత్ తీగల కింద, ట్రాన్స్ ఫార్మర్ సమీపంలో ఉండకూడదు. ఒక్కోసారి పిడుగు పడ్డ ప్రదేశంలోనే మరోసారి పడే అవకాశం ఉంటుంది. కాబట్టి ఆ ప్రాంతానికి వెళ్లకూడదు. వర్ష సూచన ఉన్నప్పుడు గొడుగులపై ఇనుప బోర్డులు, కెమెరాలు, సెల్‌ఫోన్లు దగ్గర ఉంచుకోక పోవడం చాలా మంచిది. పశువులను గుడిసెలు, కొట్టాలు, షెడ్లలో కట్టివేయాలి. చెట్ల కింద ఉంచొద్దు. ఉరుములు, మెరుపులతో వర్షం పడినప్పుడు రైతులు పొలాల వద్ద ఉండకూడదు.

# ఇరాన్ నాగరికత అంతమైపోవడం ఖాయం

మొదటి తరువాయి

చేసుకుంటామని సోమవారం ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ అమెరికా ప్రతిపాదనలను ఇరాన్ తిరస్కరించడంతో.. ట్రంప్ తాజాగా మరోసారి హెచ్చరికలు చేశారు. ఇరాన్‌లోని పౌర, మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తే.. అంతర్జాతీయ నేరంగా పరిగణిస్తామని ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటోనియో గుటెరస్ హెచ్చరించినప్పటికీ అమెరికా దాడులు కొనసాగిస్తోంది.ఇరాన్‌లోని ఖర్గ్ ఐలాండ్ లో ఉన్న దాదాపు 50 లక్ష్యాలపై తమ దళాలు దాడులు జరిపినట్లు అమెరికా వెల్లడించింది. అక్కడి రక్షణ వ్యవస్థలపై కూడా దాడులు చేసినట్లు తెలిపింది. ఈ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవడానికి మెరైన్‌లతో ఆపరేషన్ చేపట్టడానికి అగ్రరాజ్యం యోచిస్తున్నట్లు సమాచారం. ఇరాన్‌లోని పలు ప్రాంతాల్లోనూ అమెరికా-ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ స్పందించింది. ఈ రాత్రికి ఇరాన్ నాగరికత తుడిచి పెట్టుకోబోతోందంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను తిప్పికొట్టింది. అమెరికా, దాని మిత్రదేశాలే పురాతన నాగరికత కలిగిన ఇరాన్ నుంచి మరిచిపోలేని దెబ్బను రుచి చూస్తారంటూ పేర్కొంది. ఈ మేరకు దక్షిణ ఆఫ్రికాలోని ఇరాన్ ఎంబసీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది.

# ఐదు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్ నిషేధం

మొదటి తరువాయి

ఎన్నికల కమిషన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నిర్దిష్ట సమయంలో ఎగ్జిట్ పోల్స్ నిర్వహించడం లేదా వెల్లడించడం ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 126ఎను ఉల్లంఘించడమేనని హెచ్చరించింది. ఉల్లంఘించిన వారికి రెండేళ్ల కఠిన కారాగారశిక్ష లేదా జరిమానా , లేదా రెండూ అమలు చేయవచ్చని ఆ ప్రకటనలో తెలిపింది.కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి సహా కేరళ, అస్సాం రాష్ట్రాల్లో ఏప్రిల్ 9న, తమిళనాడులో ఏప్రిల్ 23న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. పశ్చిమబెంగాల్‌లో రెండు దశల్లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు ఏప్రిల్ 30 వెలువడనున్నాయి. కేరళ, పుదుచ్చేరిల్లో మంగళవారం సాయంత్రం 6.00గంటలకు ప్రచారాన్ని నిలిపివేయాల్సి వుండగా, అస్సాంలో సాయంత్రం 5.00గంటల నుండి నిషేధం అమలు కానుంది. పరిమిత సంఖ్యలో పార్టీ కార్యకర్తలు లేదా అభ్యర్థి ఇంటింటికి వెళ్లి చేసే ప్రచారం మినహా, మరే ఇతర ప్రచారానికి అనుమతి లేదు.

# ఆరు గ్యారెంటీలు 900 రోజులైనా ఏవీ

మొదటి తరువాయి

అవుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని చెప్పారు. పరిగిలో రైతులను పరామర్శించేందుకు వెళ్తుంటే తమను అరెస్టు చేశారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పాలన.. గడీల పాలన.. బేడీల పాలన.. గుడ్డి పాలన అంటూ హరీశ్ రావు అభివర్ణించారు. సాగుకు పనికిరాని భూముల్లో పరిశ్రమలు పెట్టండంటూ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఎస్సీ, ఎస్టీ రైతులు సాగు చేసుకుంటున్నా భూములను ఎందుకు లాక్కుంటున్నారంటూ ప్రభుత్వాన్ని సూటిగా ఆయన ప్రశ్నించారు. మీ పాలన అంతా బోగస్ మాటలు.. బోగస్ పాలన అంటూ రేవంత్ పరిపాలనను ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి మించిన రావణాసురుడు ఎవరైనా ఉన్నారా? అని ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రశ్నించారు. రామరాజ్యం వస్తుంది.. కేసీఆర్ రాజ్యం వస్తుందని ఈ సందర్భంగా హరీశ్ రావు విశ్వాసం వ్యక్తం చేశారు. పరిగిలో రైతులకు మద్దతు తెలిపేందుకు వెళ్తన్న హరీశ్ రావుతో ఆయన అనుచరులను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దాంతో హరీశ్ రావు పైవిధంగా స్పందించారు. పోలీసు నిర్బంధాలు, అణిచివేత చర్యల మధ్య వికారాబాద్ జిల్లా పరిగి రైతుల వద్దకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు బయల్దేరారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర రెడ్డి, దివాకర్ రావు, మాజీ చైర్మన్ ఎర్రోళ్ల దయాకర్‌రావుతో కలిసి ఆయన పరిగికి బయల్దేరారు. ఈ క్రమంలో మార్గమధ్యలో అప్పా జంక్షన్ వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు.పరిగికి చేరుకోకుండా హరీశ్‌రావును పోలీసులు అడ్డుకున్నారు. హరీశ్‌రావు కాన్వాయ్ ముందుకు వెళ్లకుండా లారీలను రోడ్డుకు అడ్డంగా పెట్టారు. రైతులకు భరోసాగా వెళ్తున్న హరీశ్‌రావును అరెస్టు చేసేందుకు యత్నించారు. అయితే పోలీసుల తీరును బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

# విజయన్, మోడీ మంచి మిత్రులు


మొదటి తరువాయి



కేరళం యువత హార్డ్ వర్కింగ్ పీపుల్ అని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. తాజాగా కేరళం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ అక్కడి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. గల్ఫ్ దేశాల అభివృద్ధిలో కేరళం యువత పాత్ర కీలకమన్నారు. కేరళంలోనే విషాద స్టోరీలకు యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వం చరమాంకం పలుకుందన్నారు. యూడీఎఫ్ గవర్నమెంట్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పినరయి విజయన్ అంటే తనకు గౌరవమని.. కానీ ఆయన ప్రభుత్వం అంటే తనకు నచ్చదన్నారు. ఊమెన్ చాండీ కరుణాకరన్ ఆధ్వర్యంలో కేరళ అభివృద్ధి చెందిందన్నారు. కేరళంకు పినరయి విజయన్, మోడీలు వద్దు. పినరయి విజయన్ జ్యోతి బసు, సోమనాథ్ చటర్జీలను మరచిపోయి చాలా కాలం అయ్యింది. ఎన్డీఏ తరపున పినరయి విజయన్ కేరళంలో పని చేస్తున్నారు. కేరళంలో ప్రతి సమస్యకు కారణం పినరయి విజయన్. గత పదేళ్లుగా పినరయి విజయన్ కాకుండా మరో వామపక్ష నేత లీడర్‌గా లేరు. 2023కు ముందు తెలంగాణను తాను తప్ప ఎవరు నడిపించ లేరు అని పినరయి విజయన్ స్నేహితుడు కేసీఆర్ అనుకున్నారు. కానీ కాంగ్రెస్ వచ్చి తెలంగాణలో అభివృద్ధి చేస్తోంది. కేరళంలో యూడీఎఫ్ వచ్చి పినరయి విజయన్ కోటను బద్దలు కొడుతుంది. మోడీ పినరయి విజయన్ పేరుతో కేరళంలోకి ఎంటర్ అవుతున్నారు. మోడీ, పినరయి విజయన్ ఇద్దరూ బ్రదర్స్. కేరళంలో పినరయి, ఢిల్లీలో మోడీ మంచి మిత్రులని సీఎం రేవంత్ విమర్శలు గుప్పించారు.

# ఈ యేడు వర్షాలు అంతంత మాత్రమే

**-సగటుకన్నా తక్కువ వర్షపాతం నమోదు**
**-వాతావరణ సంస్థ స్కైమెట్ వెల్లడి**



**న్యూఢిల్లీ,**

భారత్‌లో ఈ ఏడాది వర్షాకాలంలో సాధారణ కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. నైరుతి రుతుపవనాలు కొనసాగే వర్షాకాలం రెండో భాగమైన జూన్-సెప్టెంబర్‌లో ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ వెల్లడించింది. నైరుతి రుతుపవనాల కాలంలో దీర్ఘకాలిక వర్షపాతం సగటున 868.6 మిల్లీమీటర్లు కాగా, అందులో 94 శాతం వర్షాలు మాత్రమే పడే అవకాశాలున్నాయని తెలిపింది. 2026 వర్షాకాలం సీజన్‌లో నమోదయ్యే వర్షపాతం అంచనాలను భారత వాతావరణ శాఖ వచ్చే వారంలో విడుదల చేయనుంది. భారత్‌లో ఏడాదిలో నమోదయ్యే వర్షపాతంలో దాదాపు 70 శాతం వరకూ నైరుతి రుతుపవనాల వల్లే సాధ్యమవుతుంటుంది. నైరుతి రుతుపవనాలు జూన్ నుంచి సెప్టెంబర్ వరకూ వరి, పత్తి, చెరుకు సహా ఖరీఫ్ పంటల సాగుకు కీలకమవుతాయి. సాధారణంగా జూన్ 1 లేదా మొదటి వారంలో కేరళను రుతుపవనాలు తాకి, జూలై 15 నాటికి ఉత్తరాది సహా దేశమంతటా విస్తరిస్తాయి. కాగా, అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకూ వచ్చే ఈశాన్య రుతుపవనాలు స్వల్పకాలికమే అయినా అగ్నేయ భారతదేశానికి, ముఖ్యంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాలకు ఈ వర్షాలు కీలకం. శీతాకాలంలో మధ్యధరా ప్రాంతం నుంచి వచ్చే అల్పపీడన వ్యవస్థల కారణంగా తేలిక పాటి నుంచి భారీ వర్షాలు, మంచు కురియడానికి కారణమవుతుంటాయి. అయితే ఈ వర్షాలు ఉత్తరభారతదేశంలో కీలకమైన రబీ పంటలు, ముఖ్యంగా గోధుమలకు చాలా ఉపయోగకరం.

# తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసింది

మొదటి తరువాయి

తెలంగాణలో లేదని డీజీపీ స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్ విజయవంతం కావడంతో పాటు, కీలక నాయకత్వం , సైన్యాధ్యక్షులు సైతం బయటకు రావడంతో ఆ వ్యవస్థ పూర్తిగా కొలాప్స్ అయిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు ఈ ప్రాంతాలు నక్సల్ రహిత జోన్లుగా మారాయని, ప్రజలు స్వేచ్ఛగా తిరుగుతున్నారని తెలిపారు. గతంలో కనీస సౌకర్యాలు లేకపోవడమే నక్సలిజం పెరగడానికి ప్రధాన కారణమని గుర్తించిన ప్రభుత్వం, ఇప్పుడు ఆ లోటును భర్తీ చేస్తోంది. బాహ్య ప్రపంచంతో సంబంధం లేని కర్రెగుట్టల వంటి ప్రాంతాలకు ఇప్పుడు బిటి రోడ్ల నిర్మాణం జరుగుతోంది. దీనివల్ల ఆదివాసీలకు రవాణా సౌకర్యం మెరుగుపడింది. అత్యవసర సమయాల్లో ఆసుపత్రికి వెళ్లడానికి గ్రామస్తుల కోసం ప్రభుత్వం ఒక ఆటో , టూ వీలర్‌ను కమ్యూనిటీ వాహనాలుగా అందజేసింది. గతంలో 12-13 కిలోమీటర్లు కాలినడకన వెళ్లాల్సిన దుస్థితి ఇప్పుడు తొలగిపోయింది. ఇప్పటికీ విద్యుత్ సౌకర్యం లేని మారుమూల ఇళ్లకు సోలార్ కందిళ్లను పంపిణీ చేయడం ద్వారా ప్రభుత్వం చీకట్లను తొలగిస్తోంది. కనీసం ఆధార్ కార్డులు, ఓటు హక్కు వంటి కనీస గుర్తింపు కూడా లేని ఆదివాసీలకు ఇప్పుడు అన్ని ప్రభుత్వ ఫలాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ బాస్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే అవకాశం ఉందని, అటవీ వనరులను కాపాడుకుంటూనే అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని డీజీపీ భరోసా ఇచ్చారు. తుపాకీ గొట్టం ద్వారా కాకుండా, అభివృద్ధి ద్వారానే మార్పు సాధ్యమని తెలంగాణ ప్రభుత్వం నిరూపిస్తోంది. కర్రెగుట్టల వంటి ప్రాంతాల్లో వేసిన రోడ్లు కేవలం రవాణా కోసమే కాదు, ఆ ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం వేసిన బాటలు అని చెప్పవచ్చున్నారు.

# పాకిస్తాన్‌లో 'స్మార్ట్ లాక్‌డౌన్'

**చమురు సంక్షోభంతో కీలక నిర్ణయం**




**న్యూఢిల్లీ,**

ఇరాన్ యుద్ధం ప్రభావం పాకిస్తాన్‌పై గట్టిగా పడుతోంది. హార్ముజ్ జలసంధి మూసివేయడం, విదేశాల నుంచి చమురు రాకపోవడంతో పాకిస్తాన్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. చమురు కొరత ప్రభావంతో ఇప్పటికే దేశంలో పలు ఆంక్షలు విధించిన పాక్ ప్రభుత్వం తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో 'స్మార్ట్ లాక్‌డౌన్' విధిస్తూ పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఆదేశాలు జారీ చేశారు. చమురు కొరతపై రాష్ట్రాల సీఎంలతో సమావేశం అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నాడు.చమురు వినియోగాన్ని తగ్గించేందుకు, ఉన్న నిల్వల్ని కాపాడుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పాక్ ప్రధాని చెప్పాడు. 'స్మార్ట్ లాక్‌డౌన్' పై స్థానిక రేడియో వెల్లడించిన వివరాల ప్రకారం.. పాక్‌లోని పంజాబ్, ఖైబర్ పక్తుంఖ్వా, బలూచిస్తాన్, ఇస్లామాబాద్, గిల్గిత్ బల్తిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ వంటి ప్రాంతాల్లో పలు ఆంక్షలు విధించారు. మార్కెట్లు, షాపులు, ఇతర కమర్షియల్ స్పేసెస్ అన్నీ రాత్రి ఎనిమిది గంటలకు మూసేయాలి. కొన్ని ప్రాంతాల్లో మాత్రమే మినహాయింపులు ఇచ్చారు. అక్కడ రాత్రి 9 గంటల వరకు అనుమతి ఉంటుంది. జనరల్ స్టోర్స్, డిపార్ట్‌మెంట్ స్టోర్స్ వంటివి ఎనిమిది గంటలకే మూసేయాలి. అలాగే, బేకరీలు, రెస్టారెంట్లు, ఇతర ఫుడ్ ఔట్‌లెట్లు మాత్రం రాత్రి 10 గంటల వరకు తెరిచి ఉంచొచ్చు. అలాగే, పెళ్లి వేడుకలపై కూడా ఆంక్షలు విధించారు. రాత్రి 10 గంటల తర్వాత ఇళ్లల్లో మాత్రమే పెళ్లి వేడుకలు తక్కువ మందితో నిర్వహించుకోవాలి. మెడికల్ స్టోర్స్, ఫార్మసీలు మాత్రం ఎల్లప్పుడూ తెరిచి ఉంటాయి. ఈ ఆంక్షలన్నీ మంగళవారం నుంచే అమలు చేయబోతున్నట్లు ప్రభుత్వం తెలిపింది. కొన్ని చోట్ల ప్రైవేటు వాహనాలపై నిషేధం విధించారు. అలాగే, ప్రభుత్వ రవాణా ఉచితంగా అందిస్తున్నారు. నెల రోజులపాటు గిల్గిత్, ముజఫరాబాద్ వంటి చోట్ల ఉచిత ప్రయాణం చేయవచ్చు. హార్ముజ్ జలసంధి తెరిచి, చమురు అందుబాటులోకి వచ్చే వరకు ఈ పరిస్థితి ఉంటుందని పాక్ అధికార వర్గాలు తెలిపాయి.

# రాబోయే 48 గంటలు బీ కేర్‌ఫుల్..

**ఇరాన్‌లో భారతీయులకు కేంద్రం అలర్ట్**



**న్యూఢిల్లీ,**

ఈ రాత్రి తాము చేయబోయే దాడులతో ఇరాన్ లో నాగరికత ముగిసిపోతుందని, ఈ రాత్రి ప్రపంచ చరిత్రలో కీలక ఘట్టంగా నిలిచిపోతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇరాన్‌లో నివసిస్తున్న భారత పౌరుల భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. ఈ నేపథ్యంలో టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం అత్యవసర హెచ్చరికలు చేసింది. రాబోయే 48 గంటలపాటు భారతీయులందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడివారు అక్కడే ఇళ్లకు పరిమితం కావాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన డెడ్‌లైన్ సమీపిస్తుండటంతో ఇరాన్ ప్రాంతంలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఈ హెచ్చరికలను భారతీయులందరూ తక్షణం పాటించాలని ప్రభుత్వం కోరింది. రాయబార కార్యాలయం జారీచేసిన అలర్ట్‌లో పలుకీలకమైన సూచనలు ఉన్నాయి. 'తదుపరి 48 గంటలపాటు మీరు ఎక్కడ ఉన్నారో అక్కడే ఉండండి. అనవసరంగా బయటకు రావద్దు. ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, సైనిక స్థావరాలు, ప్రభుత్వ కార్యాలయాలు వంటి సున్నితమైన ప్రాంతాలకు పూర్తిగా దూరంగా ఉండాలి. పెద్దపెద్ద బంగళాల్లో ఉండే వారు పైఅంతస్తుల్లో ఉండొద్దు' అని స్పష్టంచేసింది. అత్యవసరంగా రహదారి ప్రయాణాలు చేయాల్సి వస్తే, తప్పనిసరిగా రాయబార కార్యాలయ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించింది. ఇప్పటికే ఎంబసీ ఏర్పాటు చేసిన వసతి గృహాలు, హోటళ్లలో ఉన్నవారు తమ గదులను విడిచి బయటకు వెళ్లవద్దని, అధికారులతో నిరంతరం టచ్‌లో ఉండాలని కోరింది. హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవాలని లేదా ఒప్పందానికి రావాలని, లేనిపక్షంలో ఏప్రిల్ 7-8 తేదీల్లోగా ఇరాన్‌లోని విద్యుత్ ప్లాంట్లు, వంతెనలపై తీవ్ర దాడులు తప్పవని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించాడు. ఈ రాత్రికి ఇరాన్ నాగరికత మొత్తం తుడిచిపెట్టుకుపోతుందని వార్నింగ్ ఇచ్చాడు. ఈ క్రమంలోనే భారత ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. ఇరాన్‌లో ఉన్న విద్యార్థులు, వ్యాపారులు, యాత్రికులు సహా భారతీయులందరి భద్రతకే తమ ప్రథమ ప్రాధాన్యత అని ప్రభుత్వం స్పష్టంచేసింది. అత్యవసర సహాయం కోసం రాయబార కార్యాలయం 24 గంటలు పనిచేసేలా ప్రత్యేక మొబైల్ నంబర్లను అందుబాటులోకి తెచ్చింది. అలాగే cons.tehran@mea.gov.in ఈ-మెయిల్ ద్వారా కూడా సంప్రదించవచ్చని తెలిపింది.

RNI NO: TGTEL/25/A0471 తెలుగు దిన పత్రిక

# నాగోల్‌లో అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

● 26 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం, నిందితుడు అరెస్ట్




**నాగోల్, ఏప్రిల్07 (నేటి దర్శిని):** పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. అప్రమత్తంగా వ్యవహరించిన నాగోల్ పోలీసులు వాహన తనిఖీల్లో భాగంగా 26 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్ట్ చేశారు. నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ తెలిపిన వివరాల ప్రకారం, ఉమ్మడి నల్లగొండ జిల్లా తుర్కపల్లి మండలం పెన్ పహాడ్ గ్రామానికి చెందిన రవి నాయక్ అనే వ్యక్తి టీఎస్ 30 టీఏ 4286 నంబర్ గల టాటా ఏస్ వాహనంలో భారీగా రేషన్ బియ్యాన్ని శంషాబాద్ ప్రాంతానికి తరలిస్తున్నాడు. మంగళవారం నాగోల్ చౌరస్తా వద్ద ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాధారణ వాహన తనిఖీల్లో అనుమానాస్పదంగా కనిపించిన వాహనాన్ని పోలీసులు ఆపి తనిఖీ చేయగా, వాహనంలో పెద్ద మొత్తంలో రేషన్ బియ్యం నిల్వ ఉన్నట్లు గుర్తించారు. పరిశీలనలో సుమారు 26 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు తేలింది. ఈ బియ్యాన్ని శంషాబాద్ ప్రాంతంలోని ఇటుక బట్టీలలో పనిచేసే కూలీలకు విక్రయించేందుకు తరలిస్తున్నట్లు పోలీసులు నిర్ధారించారు. ప్రభుత్వం పేదలకు అందించే రేషన్ బియ్యాన్ని అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించి లాభాపేక్షతో విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడైంది.
ఈ ఘటనపై నిందితుడిపై ఈసీ పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు, స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ అధికారులకు అప్పగించారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు. ఇలాంటి అక్రమ రవాణాలపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు కూడా అనుమానాస్పదంగా రేషన్ సరుకుల తరలింపు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు.

# మిడ్జిల్‌లో క్రీడల మహాసంభరం


● యువశక్తి ప్రదర్శనకు వేదిక



**మిడ్జిల్, ఏప్రిల్ 07 (నేటి దర్శిని ప్రతినిధి):** మిడ్జిల్ మండల కేంద్రంలోని క్రికెట్ మైదానంలో ఈరోజు జడ్చర్ల నియోజకవర్గ సంసద్ ఖేల్ కోఆర్డినేటర్లు రాజేశ్వర్, పల్లె తిరుపతి మీడియాతో మాట్లాడుతూ "సంసద్ ఖేల్ మహోత్సవ్ 2025-26" నిర్వహణపై కీలక వివరాలను వెల్లడించారు. ఈ మహోత్సవం యువతలో క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణను పెంపొందించేందుకు భారత పార్లమెంట్ సభ్యురాలి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న అతిపెద్ద క్రీడా సంబరమని తెలిపారు. "ఫిట్ ఇండియా" మరియు "విక్షిత్ భారత్ కోసం ఫిట్ యువ" లక్ష్యాలతో యువ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి మిడ్జిల్ మండల కేంద్రంలో క్రీడా పోటీలు ప్రారంభం కానున్నాయని, క్రీడాకారులు సమయపాలనతో, క్రమశిక్షణతో పాల్గొని మండలానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ సభ్యుల ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో ఈ పోటీలు నిర్వహించబడుతున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన యువతకు జాతీయ స్థాయికి ఎదగడానికి ఇది గొప్ప వేదికగా నిలుస్తుందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు యువతలో జట్టుకృషి పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ పోటీల్లో క్రికెట్, ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ వంటి పలు క్రీడలు నిర్వహించబడనున్నాయి. గెలుపోటములకు మాత్రమే పరిమితం కాకుండా, క్రమశిక్షణ గల యువతను తయారు చేయడం ద్వారా దేశ నిర్మాణానికి దోహదపడే లక్ష్యంతో ఈ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరేష్ నాయక్, జంగయ్య, క్రీడాకారులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# డిండి-ఎస్ఎల్‌బీసీతో రైతులకు సాగునీరు





● 2028 జూన్ నాటికి పనులు పూర్తి చేయాలి ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ, ఏప్రిల్ 7 నేటి దర్శిని ప్రతినిధి :** డిండి, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుల ద్వారా రైతులకు సమృద్ధిగా సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. 2028 జూన్ నాటికి ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ పనులు పూర్తయ్యేలా కృషి చేయాలని ఆదేశించారు. భూసేకరణ, రైతులకు పరిహారం చెల్లింపులు ఆలస్యం కాకుండా చూడాలని తెలిపారు. ప్రాజెక్టుల అమలులో అధికారులు, ఇంజనీర్లు, కాంట్రాక్ట్ సంస్థలు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు. పెండ్లిపాకల రిజర్వాయర్ ముంపు గ్రామాలైన గుడితండా, హరిజతండా, పత్యతండా, కారోబార్ తండాల నిర్వాసితులకు తగిన పరిహారం, పునరావాసం కల్పించాలని ఆదేశించారు. గాజీనగర్, శాఖవెల్లి, నేరేడుగొమ్ము ప్రాంతాల్లో మిస్సింగ్ సర్వే నంబర్లను తక్షణమే సర్వే చేసి హక్కులు కల్పించాలని సూచించారు. ప్రాజెక్టుల వల్ల ప్రభావితులైన ప్రజల హక్కులను కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో ఆర్‌డీఓ రమణారెడ్డి, ఎఫ్‌డీఓ రాజ్‌కుమార్, డీఎఫ్ఓ సంగీత, ప్రత్యేక ఉప కలెక్టర్ నీలా, అరుణతో పాటు ఇరిగేషన్, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హోమ్మంతులపల్లిలో సీసీ కెమెరాల అవగాహన

● నెలాఖరులోపు ఏర్పాటు హామీ




**చింతపల్లి, ఏప్రిల్ 7 నేటి దర్శిని ప్రతినిధి :** చింతపల్లి మండలంలోని హోమ్మంతులపల్లి గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో సీసీ కెమెరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దేవరకొండ డీఎస్పీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్థులకు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. గ్రామ భద్రతకు సీసీ కెమెరాలు అవసరమని పోలీసులు సూచించగా గ్రామస్థులు సానుకూలంగా స్పందించారు. ఈ నెలాఖరులోపు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.



మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నికకు నాకు సహకరించిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డికి, మండల,జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదలు తెలియజేసిన మేడిపల్లి నరేందర్ రెడ్డి
(నేటి దర్శిని ప్రతినిధి మిడ్జిల్)

## గవర్నర్ శివప్రతాప్ శుక్లా నీ మర్యాదపూర్వకంగా కలిసిన ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి...



**ఆమనగల్లు,ఏప్రిల్07 (నేటి దర్శిని ప్రతినిధి):** తెలంగాణ ఆహార కమిషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి లోక్ భవన్ హైదరాబాదులో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో ఫుడ్ కమీషన్ సభ్యులు ఆనంద్, భారతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆహార భద్రత, ప్రజలకు నాణ్యమైన ఆహార సరఫరా,పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం (పిడిఎస్) అమలు వంటి కీలక అంశాలపై చర్చ జరిగింది. అర్హులైన లబ్ధిదారులకు సరైన సమయంలో దాన్యం మరియు ఇతర అవసరమైన వస్తువులు అందేలా తీసుకుంటున్న చర్యలను చైర్మన్ గవర్నర్ కు వివరించారు. అలాగే రేషన్ దుకాణాల నిర్వహణలో పారదర్శకత, అవినీతి నివారణ డిజిటల్ సాంకేతికత యూనియన్ ద్వారా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చే అంశాలపై కూడా చర్చించారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కమిషన్ చేపడుతున్న చర్యలను సభ్యులు గవర్నర్ కు వివరించారు. గవర్నర్ శివప్రతాప్ శుక్ల రాష్ట్రంలో ఆహార భద్రత వ్యవస్థ మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని దిశగా అధికారులు కృషి చేయాలని సూచిస్తూ ఫుడ్ కమిషన్ చేస్తున్న సేవలను ఆయన అభినందించారు.

## టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ఆమనగల్లులో ఘన స్వాగతం




**ఆమనగల్లు,ఏప్రిల్07(నేటి దర్శని ప్రతినిధి):** నాగర్ కర్నూలు జిల్లా పర్యటనకు వెళ్తున్న రాష్ట్ర టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి, ఏఐసీసీ కార్యదర్శి, సి డబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ చల్లా వంశీచందు రెడ్డి, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ మంగళవారం ఆమనగల్ పట్టణంలో ఘన స్వాగతం లభించింది. ఆమనగల్లు మాజీ సర్పంచ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు వారికి ఎదురేగి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చాలను అందించి,శాలువాలతో సత్కరించి, ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలగమల్ల జగన్,ఎంగలి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



జడ్చర్ల మండల్ లింగంపేట్ గ్రామంలో ప్రధానమంత్రి సంసద్ కేల్ మహోత్సవ్ లో భాగంగా లింగంపేట్ గ్రామంలో క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చేయడం జరిగింది గ్రౌండ్ ని పరిశీలిస్తున్న ప్రధానమంత్రి సంసద్ ఖేల్ పార్లమెంట్ ఇంచార్జ్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, మరియు మండల అధ్యక్షులు యాట రామకృష్ణ మరియు ఓబీసీ మండల అధ్యక్షులు శివకుమార్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్,తదితరులు క్రీడా ప్రాంగణాన్ని పర్యవేక్షించడం జరిగింది.
(నేటి దర్శిని ప్రతినిధి మిడ్జిల్)

## సంపాదకీయం

### రాజకీయం కోసం అభివృద్ధికి మోకాలడ్డరాదు !



రాజకీయాలు వేరు..అభివృద్ధి వేరు. ఈ రెంటిని కలగలిపి చూస్తే..అభివృద్ధి వెనక్కి పోతుంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన విషయంలో ఇదే జరుగుతోంది. ఎపిలో అమరావతి విషయంలనూ ఇదే కనిపిస్తోంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారు. ఇప్పుడు చూపిన నమూనా ప్రకారం ముందుకు వెళితే మంచిదే. అదేవిధంగా నిర్వాసితులకు ఉత్తమ ప్యాకేజీ, వారు ఆనందపడిపోయేలా ఉండాలి. ఇల్లుకు ఇల్లు, జాగాకు జగా అందాలి. మూసీని ప్రక్షాళన చేయడంలో ఎవ్వరికీ అభ్యంతరం ఉండదు. అలాగే మురుగనీటిని ఎలా, ఎక్కడికి తరలిస్తారన్నది కూడా పెద్ద సమస్య. హైదరాబాద్ మురుగునీటిని ఇంతకాలం మూసీలో పారబోస్తున్నారు. దానికి ప్రత్యామ్నాయం చూపాలి. ఇకపోతేమూసీ ప్రక్షాళనను వ్యతిరేకిస్తున్న బిఆర్ఎస్, బిజెపిలు ప్రత్యామ్నాయాలు చూపడం లేదు. ఇలా చేద్దామని సలహాలు ఇవ్వడం లేదు. ఎందుకంటే ఇది రాజకీయం. రాజకీయాన్ని అభివృద్ధితో ముడిపెట్టడం వల్లనే మూసీ ప్రక్షాళనను ఈ రెండు పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ తెలంగాణ అడుక్తికునేలా చేసింది. ఇలాంటి రాజకీయాల వల్లనే తెలంగాణ మరింత వెనకబాటుకు గురవుతుంది. ఇకపోతే అమరావతి విషయంలో జగన్, ఆయన అనుచరగణం చేస్తున్న విమర్శలు, రాజకీయాలు చూస్తుంటే..ఇలాంటి నాయకులు ఉన్నందుకు సిగ్గుపడాలి. అమరావతి రాజధాని నిర్మాణం అవసరం. కానీ అసలు రాజధానే అవసరం లేదంటున్న వారు రాజకీయాల్లో ఉండడానికి లేదు. 2019 ఎన్నికల్లో 151 సీట్ల భారీ మెజారిటీని జగన్ మోహన్ రెడ్డికి కట్టబెడితే చేసిందేమిటి. ఆనాడు మావిగన్ ఆలోచన ఎందుకు రాలేదు. ఆనాడు మడు రాజధానులంటూ ఎందుకు ఊరేగారు. రాజధాని అవసరం లేదన్న వారు ఐదేళ్లు కాలయాపన చేశారు. అప్పటి నుంచి జగన్ రాజకీయ నిజస్వరూపం వెల్లడవుతూ వచ్చింది. ప్రజలకు ఆయన ఏమిటో బోధ పడింది. కక్షలు, కార్పణ్యాలు, అసూయా ద్వేషాలతో ఐదేళ్లపాటు సాగించిన పాలనతో ప్రజలకు చైతన్యం వచ్చి ఉండాలి. ఎందుకంటే ఇలాంటి నేతను మోసినందుకు సిగ్గుపడాలి. రాజకీయాల్లో వైఫల్యాలను గుణపాఠాలుగా మలచుకొని ముందుకు సాగాలి. కానీ ఇక్కడ బిఆర్ఎస్, అక్కడ జగన్ పార్టీకి ఇవేవీ కానరావడం లేదు. ఇప్పటికీ ఈ రెండు పార్టీల నేతలకు జ్ఞానోదయం కావడం లేదు. వారికి కావలసిం దల్లా అధికార పీటం తప్ప, అభివృద్ధి కాదు. భజనపరులు చుట్టూ ఉంటే అధికారంలో ఉన్నప్పుడు ప్రజా వ్యతిరేకత కనిపించదు. ప్రజలకు డబ్బు పంచితే గంపగుత్తగా ఓట్లు పడతాయని లెక్కలు వేసుకున్న నేటి విపక్ష నేతలు ఆనాడు మళ్లీ తమదే అధికారం అని ఢంకా బజాయించారు. అందుకే అధికారంలో ఉన్నప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేయాలి. ఇప్పుడు రేవంత్ రెడ్డి అయినా అదే చేయాలి. ఎందుకంటే భూకబ్జాలపై వస్తున్న ఆరోపణలపై మేల్కోవాలి. వెంటనే ఖండించాలి. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన తనయుడిపై విపరీతమైనా ఆరోపణలు ఉన్నాయి. వీటిని ఖండించకపోవడంతో అనుమానాలు మరింతగా బలపడుతున్నాయి. రేవంత్ ఇలాంటి విషయాలపై ఖచ్చితంగా లేకుంటే వచ్చే ఎన్నికల్లో ఆయన కూడా మూసీలో కొట్టుకు పోవడం ఖాయం. నిర్మాణాత్మక పనులు ఇంకా రేవంత్ మొదలు పెట్ట లేదు. ఎంతసేపు రేషన్ కార్డులు, సన్నబియ్యం, చీరలు, ఫ్రీ బస్సు వంటివే కనిపిస్తున్నాయి. ఇవేవీ అభివృద్ధి కాదని గుర్తించాలి. ఇకపోతే ఆనాడు వైనాట్ 175 అన్న జగన్ ఇప్పుడు మళ్లీ మనదే అధికారం అంటున్నారు. తెలంగాణలో కెటిఆర్ కూడా అదే మాట్లాడుతున్నారు. ఎపిలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తికావస్తోంది. ఇంకేముందీ ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, ఇక ఉన్నది రెండేళ్ల కాలమని, చివరి సంవత్సరం అంతా ఎన్నికలకే పోతుందని, తన పాదయాత్ర కూడా ఉంటుందని జగన్ నమ్మబలుతుకున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలను ప్రజలు మరచిపోరని ఏ పార్టీ అయినా గుర్తించాలి. అధజకారంలో ఉన్నప్పుడు జగన్‌కు మావిగన్ ఆలోచన రాలేదు. అంటే అమరావతి మీద ద్వేషంతో చేస్తున్నదే అని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. మహా నగరాలతో 'మావిగన్' పోటీ పడుతుందని ప్రచారం కూడా మొదలెట్టారు. రాజ్యాంగంలో రాష్ట్రాలకు రాజధాని అనే పదం లేదని జగన్ చెప్పడం చూస్తుంటే, ఇలాంటి వ్యక్తిని ఎందుకు ఆదరించాలో ప్రజలు కూడా ఆలోచించాలి. హైదరాబాద్ మహా నగరం నుంచి వస్తున్న ఆదాయంతోనే తెలంగాణ నడుస్తోంది. ఇప్పుడు రేవంత్ ఫ్యూచర్ సిటీ అంటున్నారు. ఇది సాధ్యామా అన్నది కూడా ఆలోచించాలి. నగరాలు వాటంతటే అవే రావాలి తప్ప, చేస్తే రావు. అరావతి వేరు...ఫ్యూచర్ సిటీ వేరు అని గుర్తించాలి. ఆంధ్రప్రదేశ్‌కు ప్రస్తుతం విశాఖపట్నం నుంచి అధికంగా ఆదాయం వస్తోంది. అమరావతి మహా నగరంగా అభివృద్ధి చెందితే రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. రైతులు ఇచ్చిన భూములను అభివృద్ధి చేసి, అందులో కొంత భాగాన్ని విక్రయించి ఆ డబ్బుతో మౌలిక వసతులు కల్పించబోతున్నారు. హైదరాబాద్ ఇప్పటి రూపం సంతరించుకోవడానికి మూడు దశాబ్దాలకు పైగా పట్టింది. అభివృద్ధి అనేది నిరంతర పక్రియ. సంకుచితంగా ఆలోచించేవారు అభివృద్ధి గురించి ఆలోచించలేరు. అందుకే రాజకీయాలు వేరు. అభివృద్ది వేరు. రాజకీయ పార్టీల నేతలకు దూరదృష్టి ఉండాలి. అభివృద్ధిపై అవగాహన ఉండాలి. వందేళ్ల ముందు గురించి ఆలోచించాలి. అంతేగాని రాజకీయాలతో వెనకేసుకుని బతుకుదామనుకునే వారు పాలకులు కాబోరు.

# మణిపూర్‌లో మరోసారి ఉద్రిక్తత

- ఇంటిపై రాకెట్ దాడి.. ఇద్దరు చిన్నారులు మృతి..



న్యూఢిల్లీ, ఏప్రిల్ 7 (నేటి దర్శిని)
ఈశాన్య రాష్ట్రం మణిపూర్ మరోసారి హింసాత్మకంగా మారింది. గుర్తు తెలియని దుండగులు జరిపిన రాకెట్ దాడి కారణంగా ఇద్దరు చిన్నారులు మరణించగా, వారి తల్లి గాయపడింది. దీంతో ఘటన జరిగిన బిష్ణాపూర్ జిల్లాలో ఆందోళనలు చెలరేగాయి. ఈ కారణంగా చుట్టుపక్కల ప్రాంతాల్లో అధికారులు ఇంటర్నెట్ బంద్ చేశారు. పలు చోట్ల కర్ఫ్యూ విధించారు. మణిపూర్‌లో కొన్నేళ్లుగా మైటీ, కుకీ తెగల మధ్య ఘర్షణ ఉన్న సంగతి తెలిసిందే.గతంలో ఘర్షణలు జరిగిన ప్రాంతాల్లో బిష్ణాపూర్ జిల్లా కూడా ఒకటి. ఈ జిల్లాలోని మోయిరంగ్ ప్రాంతంలోని ట్రోంగ్లాబి అవాంగ్ లైకై అనే గ్రామంలో సోమవారం అర్ధరాత్రి తర్వాత ఒక ఇంటిపై కొందరు దుండుగులు రాకెట్ దాడి చేశారు. ఈ దాడిలో ఇంట్లో నిద్రిస్తున్న ఇద్దరు పిల్లలు మరణించారు. వారి తల్లి గాయపడ్డారు. మృతుల్లో ఐదేళ్ల బాలుడు, ఆరు నెలల పాప ఉంది. ఈ దాడి ఘటనతో మరోసారి ఈ ప్రాంతంలో ఉద్రిక్తత తలెత్తింది. స్థానికులు భారీ ఎత్తున ఆందోళనకు దిగారు. దగ్గర్లోని ఆయిల్ ట్యాంకులు, ట్రక్కులు తగలబెట్టారు. ఆస్తులు ధ్వంసం చేశారు. దీంతో పోలీసులు, భద్రతా దళాలు అక్కడికి చేరుకుని శాంతింపజేసేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో భద్రతా బలగాలు కాల్పులు జరిపాయి. ఈ ఘటనలో 19 వరకు గాయపడ్డట్లు తెలుస్తోంది. ఈ ఘర్షణలు మరింత చెలరేగకుండా అధికారులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. తప్పుడు సమాచారం వ్యాపించకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా బిష్ణాపూర్‌తోపాటు మరో నాలుగు జిల్లాల్లో ఇంటర్నెట్ బంద్ చేశారు. కొన్ని ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు. ఈ ఘటనను మణిపూర్ సీఎం వై ఖేంచంద్ సింగ్ ఖండించారు. ఇంటిపై రాకెట్‌తో దాడి చేయడాన్ని తీవ్రవాద చర్యగా అభివర్ణించారు. మరోవైపు కుకీ తెగల వాళ్లే ఈ దాడి చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# ఎల్‌డిఎఫ్ విజయం తథ్యం

- ప్రజల మద్దతు మాకే..
- 2021 ఎన్నికల కంటే ఎక్కువ సీట్లు గెలుచుకుంటాం
- వివిధ స్థాయిల్లో యుడిఎఫ్‌ను ప్రజలు తిరస్కరించారు
- బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎకు ఖాళీ చేతులే
- కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 7 (నేటి దర్శిని)
: కేరళలో ఈ నెల 9న జరగనున్న ఎన్నికలు నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఎల్‌డిఎఫ్ విజయం పట్ల ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. దశాబ్దకాలంగా అధికారంలో ఉన్నప్పటికీ సిపిఎం నేతృత్వంలోని కూటమికి ప్రజల మద్దతు కొనసాగుతోందని ఆయన అన్నారు. కేరళలోని కన్నూర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పినరయి విజయన్ మాట్లాడారు. ప్రజలతో తాను ఇటీవల జరిపిన సంభాషణల ఆధారంగా మొత్తమ్మీద ప్రజల వాతావరణం లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్‌కు అనుకూలంగానే ఉందని పేర్కొన్నారు. 'ఇక్కడి ప్రజలతో మా సంభాషణల ద్వారా మాకు అర్థమైన విషయం ఏమిటంటే, కేరళ ప్రజల మనస్తత్వం ఎల్‌డిఎఫ్‌తోనే ఉంది' అని అన్నారు. 'వివిధ స్థాయిల్లో యుడిఎఫ్‌ను తిరస్కరించారు' అని పేర్కొన్నారు. ఎల్‌డిఎఫ్ విజయంపై ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. 2021 ఎన్నికల కంటే ఎక్కువ సీట్లు గెలుచుకుని, మరింత బలమైన ప్రజాదరణతో ఎల్‌డిఎఫ్ తిరిగి అధికారంలోకి వస్తుందని విజయన్ అన్నారు. రాష్ట్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ఖాళీ చేతులతో నిండిపోతుందని కూడా ఆయన పేర్కొన్నారు. కేరళలో సిపిఎం-బిజెపి మధ్య అవగాహన ఉందని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల పట్ల పినరయి విజయన్ తీవ్రంగా స్పందించారు. ఆ ఆరోపణను తోసి పుచ్చుతూ 'ఆయన కొన్ని నిరాధారమైన ఆరోపణలు చేశారు. జవాబుదారీతనంతో మాట్లాడి ఉండాల్సింది' అని హితవు పలికారు. కాంగ్రెస్ రాజకీయ విధానాన్ని ప్రశ్నిస్తూ, అరవింద్ కేజ్రివాల్ వంటి నాయకుల పట్ల ఆ పార్టీ వైఖరిని విజయన్ ప్రస్తావించారు. 'తమ ప్రత్యర్థిని ఓడించాలనే ఆత్రుతతో.. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ వ్యవహరించిన తీరు చివరికి బిజెపికి సహాయపడింది' అని అన్నారు. అవినీతి ఆరోపణలపై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్‌ను సిబిఐ అరెస్టు చేసినప్పుడు కాంగ్రెస్ అండగా నిలవలేదని, బిజెపి చర్యలకు మద్దతు ఇచ్చిందని విమర్శించారు. 'అది బిజెపికి సమర్థవంతమైన మద్దతు కాదా?' అని ఆయన ప్రశ్నించారు. బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనల్లో పాల్గొనందుకు కేరళలోని కాంగ్రెస్‌ను కూడా పినరయి విజయన్ విమర్శించారు. 'మేము నిరసనలు నిర్వహించిన ప్పుడు... కాంగ్రెస్, యుడిఎఫ్ నాయకులను ఆహ్వానించాం. కానీ వారు పాల్గొనేందుకు నిరాకరించారు' అని ఆయన గుర్తుచేశారు. ఇలాంటి సమస్యలు 'కేవలం ఎల్‌డిఎఫ్‌కు మాత్రమే సంబంధించినవి కావు. ఇది కేరళ ఉమ్మడి సమస్య. కేరళకు కేంద్రం సృష్టించిన ఒక్క సమస్యకు వ్యతిరేకంగా కూడా కాంగ్రెస్ పోరాటం చేయలేదు' అని ఆయన విమర్శించారు.

శబరిమల మహిళల ప్రవేశం విషయంలో, జాగ్రత్తతో కూడిన, సంప్రదింపుల వైఖరిని అవలంబిస్తామన్న విషయాన్ని పినరయి విజయన్ పునరుద్ఘాటించారు. 'ఇలాంటి విషయాలు తలెత్తినప్పుడు -- ముఖ్యంగా అవి ఆచారాలు, సంప్రదాయాలకు సంబంధించినవి అయినప్పుడు -- పరిగణనలోకి తీసుకోవాల్సిన కొన్ని షరతులు ఉంటాయి' అని అన్నారు. ఏకపక్ష నిర్ణయాలకు బదులుగా 'పండితులు, సామాజిక సంస్కర్తలు' చర్చలలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు.

ఫిరాయింపులను ప్రస్తావిస్తూ 'బిజెపి ఎంపిలలో సుమారు 30 శాతం మంది కాంగ్రెస్ నుంచి వచ్చినవారే' అని ఆయన పేర్కొన్నారు. ఇది పార్టీలోని వైరుధ్యాలనే ప్రతిబింబిస్తోందని సూచించారు. వరద నిర్వహణలో తమ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టిందని అన్నారు. అందుకు నిపుణుల పరిశోధనలు స్పష్టంగా ఉన్నాయని అన్నారు. 'ఇది మానవ జోక్యం వల్ల సంభవించలేదు. పూర్తిగా ప్రకృతి వైపరీత్యాల వల్లే జరిగింది' అని ఆయన చెప్పారు. అంబలప్పుజ నుంచి యుడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీనియర్ నాయకుడు జి సుధాకరన్, సిపిఎం మహిళా నాయకురాలిపై చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. అటువంటి వ్యాఖ్యలు 'ఒక బాధ్యతాయుతమైన రాజకీయ నాయకుడు చేయకూడనివి' అని, కాంగ్రెస్‌తో చేతులు కలిపిన తరువాత ప్రమాణాలు పడిపోవడాన్ని అవి ప్రతిబింబిస్తున్నాయని ఆయన అన్నారు.

# ఇరాన్ పౌరులకు ఇజ్రాయెల్ హెచ్చరిక..


- 12 గంటలపాటు రైళ్లకు దూరంగా ఉండాలని సూచన



న్యూఢిల్లీ, ఏప్రిల్ 7(నేటి దర్శిని)
ఇరాన్-ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం ఇంకా తీవ్రమవుతోంది. ఇరాన్‌పై మరిన్ని భీకర దాడులకు ఇరు దేశాలు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ ప్రజలకు ఇజ్రాయెల్ ఒక హెచ్చరిక జారీ చేసింది. రైల్వే వ్యవస్థలకు, రైళ్లకు దూరంగా ఉండాలని హెచ్చరించింది. ముఖ్యంగా 12 గంటలపాటు రైళ్లలో ప్రయాణించకపోవడమే మంచిదని సూచించింది. స్థానిక కాలమానం ప్రకారం ఇప్పటి నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు ఇరాన్‌లోని ఏ రైళ్లలో అయినా ప్రయాణించడం మానేయండి అని ప్రజల్ని హెచ్చరిస్తూ ఎక్స్‌లో ఇజ్రాయెల్ మిలిటరీ ఒక ప్రకటన జారీ చేసింది.వారి భద్రత కోసమే ఈ వార్నింగ్ ఇస్తున్నట్లు తెలిపింది. రైళ్లలో లేదా రైల్వే లైన్ల సమీపంలో ఉంటే ప్రాణాలకు ముప్పు తప్పదని హెచ్చరించింది. ఇజ్రాయెల్ ఇరాన్‌పై సోమవారం భారీ దాడులు నిర్వహించింది. అసలుయేహ్లోని పెట్రో కెమికల్ స్థావరాలపై దాడి చేసింది. ఇరాన్‌కు అవసరమైన చమురులో 50 శాతం అందించే స్థావరంపై దాడి చేసినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇది దేశంలోనే అతిపెద్ద చమురు స్థావరం. దక్షిణ పర్స్ గ్యాస్ ఫీల్డ్‌పై దాడి జరిగినట్లు ఇరాన్ మీడియా కూడా ధృవీకరించింది. ఈ ప్రదేశంపై దాడి జరగడం అంటే ఇరాన్‌కు భారీ ఆర్థిక నష్టం కలిగినట్లే. దీని విలువ వందల కోట్ల డాలర్లు ఉంటుందని ఇజ్రాయెల్ తెలిపింది. గతవారం కూడా మరో పెట్రో స్థావరంపై ఇజ్రాయెల్ దాడి చేసింది. ఈ రెండు చమురు స్థావరాలు ఇరాన్‌లో 85 శాతం ఆయిల్ అందిస్తాయి. ఈ రెండింటి వల్ల ఇప్పుడు ఇరాన్‌లోనూ సంక్షోభం తలెత్తింది. మరోవైపు ఇరాన్ కూడా గల్ఫ్ దేశాలపై దాడులు చేస్తోంది. సౌదీ, బహ్రెయిన్‌లోని పలు ప్రాంతాలపై ఇరాన్ దాడి చేసింది. ఒక సౌదీని, బహ్రెయిన్‌ను కలిపే రోడ్డును సౌదీ మూసేసింది. మరోవైపు హార్ముజ్ జలసంధిని తెరవాలని ట్రంప్ విధించిన గడువు కూడా నేటితో పూర్తవుతుంది. రాత్రి 8 గంటలలోపు హార్ముజ్ తెరవకపోతే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించిన సంగతి తెలిసిందే.

# వందేభారత్ రైలు ఆహారంలో పురుగు..

## తయారీ సంస్థకు రూ.10 లక్షల జరిమానా



న్యూఢిల్లీ, ఏప్రిల్ 7 (నేటి దర్శిని)
వందేభారత్ రైళ్లలో ప్రయాణికులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో ఇప్పటికే అనేక ఫిర్యాదులు ఉన్నాయి. అయినప్పటికీ అప్పుడప్పుడూ నాణ్యత, శుభ్రత లేని ఆహారం, పురుగులతో కూడిన ఆహారం అందిస్తున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి. ఇటీవల ఒక ప్రయాణికుడికి వందేభారత్ రైలులో అందించిన ఆహారంలో ఏకంగా ఒక పురుగు కనబడింది. దీంతో షాక్‌కు గురైన ప్రయాణికుడు దీన్ని వీడియో తీసి, సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్ అయింది.దీనిపై స్పదించిన ఐఆర్‌టీసీ (ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్) సంస్థ ఫుడ్ కాంట్రాక్టర్‌కు భారీ జరిమానా విధించింది. ఆదిత్య దిద్వానియా అనే ప్రయాణికుడు అహ్మదాబాద్ నుంచి ముంబైకి వందేభారత్ రైలులో ప్రయాణించాడు. ఈ సందర్భంగా అతడికి రైలులో ఆహారం అందించారు. అయితే, అతడికి అందించిన ఆహారం తింటుండగా మధ్యలో ఒక పురుగు కనపడింది. అలాగే, తనతోపాటు అదే కోచ్‌లో ఇంకొకరికి కూడా అలాగే పురుగులు వచ్చాయి. దీంతో ఆ కోచ్‌లో ఇతరులు ఎవరూ ఆహారం తీసుకోలేదని తెలిపాడు. ఇక, ఈ అంశానికి సంబంధించి వీడియో తీసి, అతడు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశాడు. దీనికి ఐఆర్‌టీసీ స్పదించింది. ఆదిత్య దగ్గరినుంచి వివరాలు సేకరించింది.ఫుడ్ అందించిన కాంట్రాక్ట్ సంస్థకు రూ.10 లక్షల జరిమానా విధించినట్లు, కాంట్రాక్ట్ రద్దు చేసినట్లు తెలిపింది. అలాగే, కిచెన్ సీజ్ చేసినట్లు కూడా వెల్లడించింది. శుభ్రత, ప్రయాణికుల ఆరోగ్యానికి తాము ప్రాధాన్యమిస్తామని పేర్కొంది. అయితే, ఇకపై ఇలాంటి ఘటనలు జరగకుండా ఐఆర్‌టీసీ తగిన చర్యలు తీసుకోవాలని, కిచెన్‌లను అధికారులతో నిత్యం తనిఖీ చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కే.మహేష్ బాధ్యతలు స్వీకారం

- నాగార్జున గౌడ్ సిసిఎస్‌కు బదిలీ



**మిడ్జిల్, ఏప్రిల్ 07 (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కే.మహేష్ బాధ్యతలు స్వీకరించడం జరిగినది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ని మర్యాదపూర్వకముగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా తన సేవా వివరాలను జిల్లా ఎస్పీకి తెలియజేయడం జరిగినది. జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన నాగార్జున గౌడ్ ని మహబూబ్‌నగర్ సిసిఎస్‌కు బదిలీపై పంపించడం జరిగినది.కే.మహేష్ 2012 బ్యాచ్‌కు చెందినవారు. సూర్యాపేట, నల్గొండ ప్రాంతాల్లో సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించి, 2023లో ఇన్స్పెక్టర్గా పదోన్నతి పొందారు. అనంతరం సూర్యాపేట ఎస్బిఐ మరియు కొల్లాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించి విశేష అనుభవాన్ని సంపాదించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, జడ్చర్ల రూరల్ పరిధిలో శాంతి భద్రతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించాలని సూచించారు.

## డిఫెన్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**హయత్ నగర్, ఏప్రిల్ 07 (నేటి దర్శిని):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీల అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతులను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. ప్రజల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు విజయవంతం అవుతాయని పేర్కొన్నారు. కాలనీ అభివృద్ధికి తమ వంతు కృషి కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సామ తిరుమల రెడ్డి, నవ జీవన్ రెడ్డి, డివిజన్ భరసా పార్టీ అధ్యక్షులు చెన్నగోని శ్రీధర్ గౌడ్, భాస్కరసాగర్, మల్లేష్, దీపావళి శ్రవణ్ తదితర నాయకులు పాల్గొన్నారు. అలాగే కాలనీ అధ్యక్షులు సురేష్, ఉపాధ్యక్షులు నరసింహ, జనరల్ సెక్రటరీ నరేందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ నరేంద్ర స్వరూప్, కోశాధికారి గిరిధర్ రెడ్డి సహా పలువురు కాలనీ వాసులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నాగోల్ డివిజన్‌లో కాలనీల అభివృద్ధికి ప్రాధాన్యం: ఉప్పల శ్రీనివాస్ గుప్త



**నాగోల్, ఏప్రిల్ 07 (నేటి దర్శిని):** ఎల్బి నగర్ నియోజకవర్గ పరిధిలోని నాగోల్ డివిజన్‌లో పలు కాలనీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త తెలిపారు. ఈ సందర్భంగా నాగోల్ డివిజన్ పరిధిలోని నర్సింహా స్వామి కాలనీ ఫేస్-1, ఫేస్-2, మల్లికార్జున కాలనీ, అనంతుల జంగారెడ్డి కాలనీలలో ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ కార్తిక్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్‌లతో కలిసి కాలనీల్లో ఉన్న మౌలిక వసతుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రధానంగా రోడ్ల అభివృద్ధి, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుదల, స్ట్రీట్ లైట్ల ఏర్పాటు, పార్కుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడం ప్రభుత్వ బాధ్యత అని, కాలనీల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. స్థానిక సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాగోల్ డివిజన్ నాయకులు చిరంజీవి గౌడ్, భవాని గౌడ్, కాలనీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిఫెన్స్ కాలనీ సంక్షేమ సంఘం భవనం ప్రారంభోత్సవంలో పాల్గొన్న కళ్లెం నవజీవన్ రెడ్డి




**హయత్ నగర్, ఏప్రిల్07 (నేటి దర్శిని):** హయత్ నగర్ డివిజన్ పరిధిలో నూతనంగా నిర్మించిన డిఫెన్స్ కాలనీ సంక్షేమ సంఘం భవనం ఘనంగా ప్రారంభించబడింది. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్మించిన ఈ భవనం అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సంఘ భవనం ద్వారా కాలనీవాసులు సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఒక సమగ్ర వేదిక లభిస్తుందని తెలిపారు.ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, భవిష్యత్తులో కూడా కాలనీ అభివృద్ధికి అవసరమైన ప్రతి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఐక్యతతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, అందరూ కలిసికట్టుగా కాలనీ పురోగతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు గంగాని శ్రీనివాస్, కాలనీ అధ్యక్షుడు సురేష్, సంక్షేమ సంఘం సభ్యులు శ్రవణ్, సోమేశ్వర్ రావు, నర్సింహా, ఎన్. శ్రీనివాస్ రెడ్డి, కోటేశ్వర్ రావు, రాఘవేంద్ర రెడ్డి, బాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# యునెస్కో గుర్తింపు లక్ష్యంగా ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా: వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

- వేయి స్తంభాలఆలయాన్ని సందర్శించి ప్రస్తుత పరిస్థితులను పరిశీలించిన వరంగల్ ఎంపీ
- ఆలయంలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై అధికారులతో సమగ్ర సమీక్ష
- స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసిన ఎంపీ
- ఆలయ పరిసరాల సుందరీకరణకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం
- వరంగల్ ఈస్ట్ పరిధిలోని 14 ఆలయాల అభివృద్ధిపై దృష్టి సారించాం

**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 7 (నేటి దర్శిని బ్యూరో):** ఓరుగల్లుచారిత్రక ప్రాధాన్యం గల వేయి స్తంభాల ఆలయ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.14.44 కోట్లు మంజూరు చేసిన నేపథ్యంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా చేపట్టబోయే అభివృద్ధి పనులపై అధికారులతో సమగ్రంగా సమీక్షించారు.ముందుగా స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి ఆలయానికి చేరుకున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు వారికి వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కేంద్ర నిధులు సాధించడం ఆనందదాయకమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. పలుమార్లు కేంద్ర మంత్రులు, పురావస్తు శాఖ అధికారులతో సమన్వయం చేస్తూ ప్రతిపాదనలు సమర్పించిన ఫలితంగానే ఈ నిధులు మంజూరైనట్లు



పేర్కొన్నారు. ఇప్పుడు ఇతర పార్టీలు కృషి చేయకుండా తామే చేశామంటూ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వానికి గతంలో పంపిన ప్రతిపాదనల వివరాలను స్వయంగా మీడియాకు వెల్లడించారు. ఆలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కేంద్ర మంత్రితో పాటు సంబంధిత అధికారులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించినట్లు చెప్పారు.మొదట రూ.10 కోట్ల నిధులు కోరగా, ప్రభుత్వం చివరకు రూ.14 కోట్లకు పైగా మంజూరు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ నిధులను పూర్తిగా ఆలయాల అభివృద్ధి పనులకు వినియోగించనున్నట్లు తెలిపారు. టెండర్ ప్రక్రియను త్వరలో ప్రారంభించి, వివిధ భాగాల అభివృద్ధికి తుది నిర్ణయాలు తీసుకుంటామని వెల్లడించారు.ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్, డిసెంబర్ నెలల్లో కేంద్ర మంత్రులు, పురావస్తు విభాగం డైరెక్టర్ జనరల్‌కు లేఖలు రాస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరినట్లు వివరించారు. ఆలయ పరిసరాలను ల్యాండ్స్‌కేపింగ్ ద్వారా మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాష్ట్ర వనరుల నుంచి తొలుత రూ.4 కోట్ల ప్రతిపాదన వచ్చినప్పటికీ, అభివృద్ధి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనంగా నిధులు సాధించినట్లు పేర్కొన్నారు. అవసరమైతే మరిన్ని నిధులను కూడా వినియోగించుకునే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాంతానికి యునెస్కో గుర్తింపు సాధించాలంటే వారసత్వ సంపదను పరిరక్షిస్తూ అభివృద్ధి చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. వరంగల్ ఈస్ట్ పరిధిలో ఉన్న సుమారు 14 ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు.పార్కులు, ఆలయాలు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ద్వారా వరంగల్‌ను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సహకారంతో ఈ పనులు త్వరితగతిన పూర్తవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల ఆశలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తూ వరంగల్ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.


# గుంటలుగా వ్యవసాయ భూముల అక్రమ రిజిస్ట్రేషన్లు

- వింజమూరు గ్రామంలో వివాదాస్పద రిజిస్ట్రేషన్లు
- రెవెన్యూ సర్వే నంబర్లు 524, 527లో అక్రమాలు
- తహసిల్దార్ పాత్రపై అనుమానాలు
- ఆర్డీఓకు ఫిర్యాదు చేసిన భూముల పరిరక్షణ సమితి
- వెంటనే విచారణ జరపాలని డిమాండ్

**చింతపల్లి, ఏప్రిల్ 7 (నేటి దర్శిని ప్రతినిధి):** నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో వ్యవసాయ భూములను గుంటలుగా చేసి అక్రమ రిజిస్ట్రేషన్ల చేస్తున్న వ్యవహారం వెలుగులోకి రావడం కలకలం రేపుతోంది. మండలంలోని వింజమూరు గ్రామపంచాయతీ పరిధిలోని రెవెన్యూ సర్వే నంబర్లు 524, 527లో నిబంధనలకు విరుద్ధంగా గుంటలుగా ఉన్న భూముల్లో రిజిస్ట్రేషన్లు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికుల సమాచారం ప్రకారం, ఈ భూములు సాధారణంగా రిజిస్ట్రేషన్‌కు అనర్హమైనవిగా ఉండగా, అనుమతులు లేకుండానే కొంతమంది వ్యక్తులు అధికారుల సహకారంతో రిజిస్ట్రేషన్లు చేపట్టినట్లు ఆరోపిస్తున్నారు. ఈ ప్రక్రియలో రెవెన్యూ శాఖ అధికారుల నిర్లక్ష్యం లేదా ప్రమేయం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.




ఈ నేపథ్యంలో రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి నాయకుడు శ్రీశైలం దేవరకొండ చింతపల్లి తహసిల్దార్‌పై తీవ్ర ఆరోపణలు చేస్తూ దేవరకొండ ఆర్డీఓకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో, నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని, దీని వల్ల ప్రభుత్వానికి భారీ ఆర్థిక నష్టం కలిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా, గుంటల భూములను అక్రమంగా విక్రయించడం ద్వారా ప్రజలను మోసం చేసే అవకాశముందని కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఈ



ESTD: 2024 Regd No:705/2024

భూముల పరిరక్షణ సమితి తెలంగాణ
BHOOMULA PARIRAKSHANA SAMITHI TELANGANA

GODUKONDLA PRAVEEN PRESIDENT | PALLAPU VIJAY CHAIRMAN | GANGALA SRISAILAM VICE PRESIDENT | MANDHA LINGAM TREASURER

H.No.2-85/ MONDIGOWRELLY/YACHARAM/RANGA REDDY/TELANGANA-501509 7331178782,9951578782

Date : 07/04/2026

శ్రీయుత గౌరవనీయులైన దేవరకొండ ఆర్డీవో గారికి నమస్కారాలు

విషయం:- నిబంధనలకు విరుద్ధంగా గుంటలలో రిజిస్ట్రేషన్లు చేస్తున్న రెవెన్యూ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొనుట గురించి

అయ్యా

పై విషయానుసారం తమరితో చేయు మనవి ఏమనగా...నల్గొండ జిల్లా, చింతపల్లి మండలం, వింజమూర్ గ్రామంలోని 14 ఎకరాలలో ఉన్న సర్వే నెం.524,527 లలో సాన్విక ప్రాపర్టీస్ ట్రిబుల్ ఆర్ రిచ్ ఫామ్ అనే సంస్థ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫామ్ ల్యాండ్ క్రయ విక్రయాలు జరుపుతున్నది.ఎటువంటి అనుమతులు తీసుకోకుండానే బాజాప్తా బ్రోచర్లతో గుంటలలో అమ్మకాలు చేస్తున్నది. గ్రామ పంచాయతీకి కూడా 10 శాతం భూమి ఇవ్వలేదు. మరోపక్క చింతపల్లి తహసిల్దార్ కార్యాలయంలో గుంటలలో రిజిస్ట్రేషన్లు యథావిధిగా జరుగుతున్నాయి. రెవిన్యూ, పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం వల్ల..అనుమతి లేని వెంచర్ లో కస్టమర్లు ప్లాట్లను కొంటూనే ఉన్నారు. దీనివల్ల ప్లాట్లు కొన్నవాళ్లంతా భవిష్యత్తులో మోసపోయే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులపై మరియు సాన్విక ప్రాపర్టీస్ ట్రిబుల్ ఆర్ రిచ్ ఫామ్ సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మనవి చేయుచున్నాము.

జతపరుస్తున్న పత్రాలు
1. సాన్విక ప్రాపర్టీస్ ట్రిబుల్ ఆర్ రిచ్ ఫామ్ సంస్థ పేరుతో బ్రోచర్
2.గుంటలలో చేసిన రిజిస్ట్రేషన్ వివరాలు

ఇట్లు
గంగల శ్రీశైలం
ఉపాధ్యక్షులు
తెలంగాణ భూముల పరిరక్షణ సమితి
ఫోన్ నెంబర్:-7331178782/ 9951578782

వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇక స్థానికులు కూడా ఈ అంశంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పారదర్శక విచారణ జరిపి నిజానిజాలు బయటపెట్టాలని కోరుతున్నారు. అధికారులు ఈ ఫిర్యాదుపై ఎలా స్పందిస్తారో చూడాలి.

# కాలనీలకు వరద ముప్పు లేకుండా శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యం: ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

- అభివృద్ధి పనులు నాణ్యతగా, వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచనలు చేసిన ఎమ్మెల్యే
- ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది
- వరద ముప్పు నివారణకు రూ.4 కోట్ల రూపాయలతో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ , మేయర్, ఎమ్మెల్యే



**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 7 (నేటి దర్శిని బ్యూరో):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్ గోపాలపురం ఊర చెరువు గట్టు వద్ద బలమైన రిటైనింగ్ వాల్ నిర్మించుటకు సుమారు 4 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి వరంగల్ ఎంపీ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గోపాలపురం ప్రాంత ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రజలకు మళ్లీ ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. చెరువు గట్టు వద్ద బలమైన రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టడం ద్వారా భవిష్యత్తులో వరద నీరు కాలనీల్లోకి చేరకుండా నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, నియోజకవర్గంలో ఎక్కడ సమస్యలు ఉన్నా వెంటనే గుర్తించి పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా వరదలు, ముంపు సమస్యలు తలెత్తే ప్రాంతాల్లో మౌలిక వసతులను బలోపేతం చేసి ప్రజలకు భద్రత కల్పించడం కోసం చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందించే దిశగా అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. చేపట్టిన పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు. గోపాలపురం ప్రాంత ప్రజలు భవిష్యత్తులో ముంపు భయం లేకుండా ప్రశాంతంగా జీవించేలా అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే నాగరాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు స్థానిక ప్రజలు సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరించిన ఎమ్మెల్యే బాలునాయక్



- డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే బాలునాయక్
- ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నల్గొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించిన ఎమ్మెల్యే బాలునాయక్

**దేవరకొండ, ఏప్రిల్ 07 ( నేటి దర్శిని):** భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నల్గొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రంను దేవరకొండ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఎమ్మెల్యే బాలు నాయక్ ఆవిష్కరించారు. ఈ ఏప్రిల్ 14 మంగళవారం నాడు నిర్వహించనున్న జయంతి వేడుకల పోస్టర్‌ను ప్రజాప్రతినిధులు మరియు వివిధ సామాజిక సంఘాల నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలని, ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి సమసమాజ స్థాపన కోసం కంకణబద్ధులై పని చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దేవరకొండ బస్టాండ్ వద్ద మరియు కొండమల్లేపల్లి కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహాల వద్ద నిర్వహించే ఈ ఉత్సవాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ,మైనారిటీ వర్గాల ప్రజలు, మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ హనుమంత్ సాయి చంద్ర, కాంగ్రెస్ పార్టీ డిండి మండల అధ్యక్షుడు నల్లవెల్లి రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మద్దిమడుగు భిక్షపతి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు యేకుల సురేష్, బర్పట్టి వెంకటయ్య, దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ యేకుల అంబేద్కర్, డిండి మండల ఇంచార్జ్ పెరుమాళ్ళ అనిల్ పాల్గొని జయంతి ఏర్పాట్లను వివరించారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు ఎద్దుల ఎల్లయ్య మాదిగ, ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ పీఏపల్లి మండల అధ్యక్షుడు చేపూరి లక్ష్మయ్య వద్దిపట్ల, ఉపాధ్యక్షుడు నిరూటి మధు, మండల సభ్యుడు ఎర్ర శ్రీను తమ సంఘాల తరపున పూర్తి మద్దతు ప్రకటించారు. వీరితో పాటు చందంపేట మండల అధ్యక్షుడు నంది వెంకటయ్య, ముదిగొండ సర్పంచ్ ముదిగొండ శ్యామలయ్య మాదిగ, వరకుప్పల రవి మరియు వివిధ ప్రజా సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ జయంతి వేడుకలను గతంలో కంటే మిన్నగా, పండుగ వాతావరణంలో నిర్వహించాలని నిర్ణయించారు. సామాజిక మార్పులకు మరియు నవభారత నిర్మాణానికి అంబేద్కర్ మార్గశీ చూపారని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.


# రగ్బీ క్రీడాకారుడికి కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో 20 వేల ఆర్థిక సహాయం

- క్రీడలకు పేదరికం అడ్డుకారాదు
- జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడి మంచి పేరు తెచ్చుకోవాలి
- మా ప్రోత్సాహం ఎల్లవేళలా ఉంటుంది
- కే ఎం పీ హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ కొండమల్లేపల్లి



**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 07( నేటి దర్శిని):** క్రీడలలో ఎదగడానికి పేదరికం అడ్డుకారాదని కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు అన్నారు. చింతకుంట్ల గ్రామపంచాయతీ పరిధిలోని డిఎం కుంట గ్రామానికి చెందిన అందుగుల శివలింగ స్వామి క్రీడాకారుడికి కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మంగళవారం 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. చింతకుంట్ల గ్రామపంచాయతీ పరిధిలోని డిఎంకుంట గ్రామానికి చెందిన అందుగుల పెద్ద ముత్యాలు పెద్ద రమణ దంపతుల కుమారుడు శివలింగ స్వామి దేవరకొండ లోని బీసీ గురుకుల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. రగ్బీ ఆటపై మక్కువతో ఎనిమిదవ తరగతి నుండే శిక్షణ ప్రారంభించాడు. కోచ్ ల సహకారంతో అంచలంచలుగా ఎదుగుతూ జాతీయస్థాయిలో ఆడే వరకు ఎదిగాడు. పలుమార్లు రాష్ట్రస్థాయిలో ఆడి పథకాలను సాధించాడు. ఈ నెల 20న బీహార్లో జరిగే జాతీయ పోటీలో పాల్గొనాల్సి ఉంది. ఆర్థిక సహాయం కోసం కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులను కోరగా సభ్యుల సహకారంతో 20 వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా వారు క్రీడా విద్యార్థి శివకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందర్, విప్పలపల్లి జితేందర్ యాదవ్, దండు రవికుమార్, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి,పి సైదులు, అందుగుల వెంకటేష్, గ్యార యాదగిరి, బొడ్డుపల్లి మల్లికార్జున్, అందుగుల పరమేష్, ఎండి లతీఫ్, పొగాకు మల్లేష్ యాదవ్, భోనగిరి వెంకటేష్, మలికంటి ఆంజనేయులు, భూతరాజు అంజన్ కుమార్, మహేందర్, సత్యం, రాజేందర్, విటల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న సినీ హీరోయిన్ శృతిక



**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 7 (నేటి దర్శిని బ్యూరో):** వరంగల్ నగరంలో ప్రసిద్ధి చెందిన భద్రకాళి అమ్మ వారిని "బెంగళూరు మహానగరంలో బాలిక" చిత్ర హీరోయిన్ శృతిక మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శృతిక కు అమ్మవారి శేష వస్త్రాన్ని బహుకరించి, ఆశీర్వచనాలు అందజేశారు .ప్రస్తుతం వరంగల్ నగర పరిసరాల్లో ఈ చిత్ర షూటింగ్ జరుగుతున్న నేపథ్యంలో భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరసింహామూర్తి, ధర్మకర్త తోనుపు నూరి వీరన్న , భక్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై కలెక్టర్ పరిశీలన



**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 7(నేటి దర్శిని బ్యూరో):** ఇందిరమ్మ ఇళ్ల పనుల పురోగతిని వివరంగా తెలుసుకొని, నాణ్యతతో నిర్మాణం చేపట్టాలని , వేగవంతంగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులకు సూచించారు. వరంగల్ నగరంలోని ఇందిరానగర్, గరీబ్ నగర్ లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను, వరంగల్ జిల్లా పరిధిలోని ఆశాలపల్లిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం సమయానికి పూర్తి చేయడం ముఖ్యమని ఆమె స్పష్టం చేశారు .లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకూడదని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ నెల 9 నుంచి 27 వరకు భూసార పరీక్షలపై అవగాహన



**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 7 (నేటి దర్శిని బ్యూరో):** ఉమ్మడి వరంగల్ జిల్లా లో ఈనెల 9 నుంచి 27 వరకు భూసార పరీక్షలపై రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించనున్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ అవగాహన సదస్సులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ములుగు రోడ్డు లోని ప్రాంతీయ పరిశోధన కేంద్రం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అధికారులు తెలిపారు. రైతు వేదికల వద్ద పరీక్ష నిర్వహించి భూసార పరీక్ష కార్డులను అందజేస్తారని అన్నారు. స్థానికంగా పరీక్ష నిర్వహించేందుకు సుమారు 30 వేల మంది యువ రైతులకు శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం అవగాహన ర్యాలీ ని ప్రారంభించిన కలెక్టర్




**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 7 (నేటి దర్శిని బ్యూరో):** ప్రజలందరూ ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ నగరంలోని ఎంజీఎం వద్ద ఆరోగ్యమే మహాభాగ్యం అవగాహన ర్యాలీ నీ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎంజీఎం సెంటర్లో మానవహారం నిర్వహించి ఆరోగ్య సందేశాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో మామిడి పండ్లకు డిమాండ్...!

● మామిడి పండ్లు కొనుగోలు విషయంలో జాగ్రత్త వహించాలని ఫుడ్ సేఫ్టీ అధికారులు హెచ్చరిక



**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 7(నేటి దర్శిని బ్యూరో):** ఉమ్మడి వరంగల్ జిల్లాలో మామిడి పండ్లకు గిరాకి పెరిగింది. పట్టణాల్లో, గ్రామాల్లో మామిడి పండ్ల ధరలు మండిపోతున్నాయని వినియోగదారులు వాపోతున్నారు. వరంగల్ ట్రైసిటీలో కిలో మామిడి పండ్ల ధర రూపాయలు 200 వరకు విక్రయిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం 150 నుంచి 200 వరకు మామిడి పండ్లు విక్రయిస్తున్నారు . మామిడి పండ్లను చూస్తే నోరూరించే రంగు కనిపిస్తున్నాయని ,వాటిని అమ్ముతున్నందుకు ప్రజలు ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఆలోచించి కొనుగోలు చేయాలని ఫుడ్ సేఫ్టీ అధికారులు పేర్కొన్నారు. మార్కెట్లో అమ్ముతున్న మామిడి పండ్లు అన్నీ సహజంగా పండించినవి, కావని వాటిని పరిశీలించవలసిన అవసరము ప్రజలకు ఉందని అధికారులు తెలియజేస్తున్నారు. రసాయనిక చర్య ద్వారా మామిడికాయలను పండిస్తున్నారని ,ప్రజలు కొనుగోలు చేసే ముందు పరిశీలించి తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. కార్బైట్ రసాయనిక చర్య ద్వారా మామిడికాయలను పండిస్తున్నారని అధికారులు తెలిపారు. దీంతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.


# రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 7 (నేటి దర్శిని బ్యూరో):** వైద్యులు సమయపాలన పాటించాలని హాస్పిటల్ ను పరిశుభ్రంగా ఉంచాలని, రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ నగరంలోని ఎంజీఎం ఆస్పత్రి ఓపి విభాగంలో ఎమ్మెల్యే తనిఖీ నిర్వహించారు .ఈ సందర్భంగా ఎంజీఎం సూపరిండెంట్ తో సమావేశమైన ఎమ్మెల్యే ఆసుపత్రిలో సేవలు మెరుగుదలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వరంగల్ చౌరస్తాలో బస్ షెల్టర్ నిర్మించండి

● బస్ షెల్టర్ లేక ప్రయాణికుల ఇబ్బందులు ....!



**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 7(నేటి దర్శిని బ్యూరో):** వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి కాజీపేట రైల్వే స్టేషన్ కు వెళ్ళుటకు ఆర్టీసీ బస్సులు ప్రయాణం చేస్తుంటాయి. వరంగల్ చౌరస్తాలో ఆర్టీసీ బస్సు షెల్టర్ నిర్మించకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు తెలిపారు. వేసవి కాలం కావడంతో మహిళలు బస్సుల కోసం ఎండలో వేసి ఉండలేక అవస్థలు పడుతున్నట్టు విచారం వ్యక్తం చేశారు .లోకల్ బస్సులు ఆగే ప్రదేశములో పక్కనున్న షాపులలో వేసి ఉండవలసి వస్తుందని వాపోతున్నారు . వరంగల్ చౌరస్తాలోని బట్టల షాపులు ,వివిధ వ్యాపారాల కోసం వచ్చే ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల కోసం వేచి చూడవలసిన పరిస్థితి నెలకొంది. ఇలాంటి ముఖ్యమైన కూడలిలో ఆర్టీసీ, జిడబ్ల్యుఎంసీ అధికారులు వెంటనే స్పందించి బస్సు షెల్టర్ నిర్మాణం చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# పవన్ పాల్చం జన్మదినోత్సవం సందర్భంగా నిరుపేద పిల్లలకు అల్పాహారం

● కృష్ణ గోపాల్ సేవా సమితి సేవా కార్యక్రమం







**ఎల్.బి.నగర్,ఏప్రిల్07 (నేటి దర్శిని):** పవన్ పాల్చం జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేద పిల్లల కోసం ప్రత్యేక అల్పాహార కార్యక్రమం నిర్వహించబడింది. స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పేద, నిరుపేద విద్యార్థులకు అల్పాహారం వడ్డించి సేవా భావాన్ని చాటారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ, సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ నిరుపేద పిల్లలకు సహాయం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా వారి ఆశీర్వాదాలు మన జీవితాల్లో సానుకూల ఫలితాలను ఇస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కుష్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శి మనోజ్ గుప్తా, సభ్యులు సునీల్ దరాడే, పాకా సతీష్ యాదవ్ తదితరులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కోహెడ పండ్ల మార్కెట్‌పై హరీశ్ రావు అబద్దాల ప్రచారం

● ఏఎంసి చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి
● రైతులను మోసం చేసిన చరిత్ర బీ.ఆర్.ఎస్. పార్టీది చిలుక మధుసూదన్ రెడ్డి
● కోహెడలో అంతర్జాతీయ స్థాయి మార్కెట్ ఏర్పాటు చేస్తాం
● హోల్‌సేల్ మార్కెట్ -- ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో ద్వంద్వ అభివృద్ధి ప్రణాళిక
● దుష్ప్రచారాలు ఆపకపోతే తీవ్ర పరిణామాలు: ఏఎంసి చైర్మన్ హెచ్చరిక



**తొర్రూరు, ఏప్రిల్ 7 (నేటి దర్శిని):** కోహెడ పండ్ల మార్కెట్ అంశంపై మాజీ మంత్రి హరీశ్ రావు చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా అబద్ధాల ప్రచారమని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మంగళవారం తొర్రూరులోని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోహెడ పండ్ల మార్కెట్ కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో 2011లో కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 178 ఎకరాల భూమిని కేటాయించిందని తెలిపారు. అయితే, అనంతర బి.ఆర్.ఎస్ పాలనలో దాదాపు పదేళ్లపాటు ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. కరోనా సమయంలో కొత్తపేట పండ్ల మార్కెట్‌ను ఎలాంటి ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా తొందరపాటు నిర్ణయాలతో తరలించారని, తాత్కాలిక టెంట్లతో ఏర్పాటు చేసిన మార్కెట్ గాలివానలకు దెబ్బతిన్నదని పేర్కొన్నారు. అనంతరం బాటసింగారం ప్రాంతంలోని హెచ్ఎండిఏ లాజిస్టిక్ పార్కుకు మార్కెట్‌ను తరలించడంపై కూడా విమర్శలు గుప్పించారు. ప్రస్తుతం ఉన్న 178 ఎకరాల భూమిని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల అభివృద్ధి కోసం టీజీఐఐసీకు కేటాయించామని, అదనంగా సర్వే నంబర్ 169/1లో సుమారు 239 ఎకరాలను కోహెడ మార్కెట్ అభివృద్ధికి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వెల్లడించారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు, అంతర్జాతీయ స్థాయి ఎగుమతులు-- దిగుమతులకు అనువుగా ఈ రెండు స్థలాలను అభివృద్ధి చేస్తామని చెప్పారు.హరీశ్ రావు చేస్తున్న భూముల కేటాయింపులపై ఆరోపణలు పూర్తిగా నిరాధారమని పేర్కొంటూ, భవిష్యత్తులో ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. త్వరలోనే కోహెడలో అంతర్జాతీయ స్థాయి పండ్ల మార్కెట్‌కు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, అవసరమైతే రైతులకు పూర్తి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కాకుండా రైతులు, వ్యాపారులతో నేరుగా మాట్లాడాలని బిఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాస్కరాచారి, సభ్యులు బండి మధుసూదన్ రావు, పన్యాల జైపాల్ రెడ్డి, మేకం లక్ష్మి, గణేష్ నాయక్, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నవరాజ్, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీం తదితరులు, పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి ప్రతీక్ పాఠశాలలో అడ్మిషన్ల జోరు

● ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ల కోసం లైన్లో నిలబడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు..



**నల్గొండ, ఏప్రిల్ 7 (నేటి దర్శిని):** నల్గొండ జిల్లా కేంద్రంలోని బొట్టుగూడా కోమటిరెడ్డి ప్రతీక్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో తల్లిదండ్రుల సందడి నెలకొంది. తమ పిల్లల భవిష్యత్తు కోసం మంచి విద్య అందించాలని భావించిన తల్లిదండ్రులు తెల్లవారుజామునే పాఠశాల గేట్ల వద్దకు చేరుకుని భారీ క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సొంత నిధులతో అభివృద్ధి చేసిన ఈ పాఠశాల ఆధునిక సదుపాయాలతో విద్యార్థులను ఆకట్టుకుంటోంది. స్మార్ట్ క్లాసులు, ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ ల్యాబ్స్ వంటి సాంకేతిక వనరులు విద్యార్థులకు నూతన విద్యా అనుభవాన్ని అందిస్తున్నాయి.అలాగే విశాలమైన క్రీడా మైదానం ద్వారా చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇస్తుండటం విశేషం. నల్గొండ జిల్లా మాత్రమే కాకుండా పరిసర జిల్లాల నుంచి కూడా ఈ పాఠశాలకు పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్టను పెంచిన మోడల్‌గా ఈ విద్యా సంస్థ నిలుస్తుండగా, ఇలాంటి పాఠశాలలను మరింతగా ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఉట్కూరులో ఐకెపి సెంటర్ ప్రారంభం

● రైతులు వినియోగించుకోవాలని పీడీ శేఖర్ రెడ్డి పిలుపు



**నిడమనూర్, ఏప్రిల్ 7 (నేటి దర్శనం):** నిడమనూరు మండలంలోని ఉట్కూరు గ్రామంలో ఐకెపి సెంటర్‌ను పీడీ శేఖర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ రైతులు మరియు మహిళా సంఘాలు ఐకెపి సెంటర్ సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన సదుపాయాలు అందుబాటులోకి రావడంతో వారి ఆర్థికాభివృద్ధికి ఇది దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, ఎమ్మార్వో జంగాల కృష్ణయ్య, గ్రామ సర్పంచ్ కురుమెటి వసుమతి నర్సింహా, కేశబోయిన జానయ్య, బత్తిన నరేందర్, కాంగ్రెస్ నాయకులు వల్లబ్ రెడ్డి, విజయ్ (ఏపిఎం), నరహరి (సంఘ బంధం అధ్యక్షులు), బుగ్గలమ్మ, నాగమ్మ, శోభ (విలేజ్ బుక్ కీపర్), మొగలయ్య, వార్డు సభ్యులు నర్సింగ్ కృష్ణయ్య, బసిపాక విజయ్, నర్సింగ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పుల్లెంల గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**చండూర్, ఏప్రిల్ 7 (నేటి దర్శిని):** మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చండూర్ మండలం పుల్లెంల గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మొత్తం లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.
బొడ్డు సత్తయ్యకు రూ.24,000, బొడ్డు వెంకన్నకు రూ.15,000, లోక జయశ్రీకి రూ.60,000, నీలకంఠం మారయ్యకు రూ.27,000, ముక్కముల రాజుకు రూ.24,000, పాలకూరి సైదులకు రూ.15,000, ఎర్ర యాదగిరికి రూ.60,000 విలువైన చెక్కులను అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముక్కముల వెంకన్న, ఉప సర్పంచ్ చెడుబుద్ధి ఉషయ్య, మాజీ ఎంపీటీసీ వడ్డగోని రాఘవేందర్, కాంగ్రెస్ మండల నాయకులు మందడి శంకర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు వడ్డగోని చంద్రశేఖర్ గౌడ్, ముక్కముల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక సేనలో కొమ్ము సోమనరసయ్య నియామకం



**తిరుమలగిరి, ఏప్రిల్ 7 (నేటి దర్శిని):** సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన కొమ్ము సోమనరసయ్యను సాంస్కృతిక సేనలో కీలక బాధ్యతలకు నియమించినట్లు జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సోమనరసయ్య మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన ఏఐసీసీ కమిటీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్, తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్సోజు నరేష్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై ప్రభుత్వ సంక్షేమ పథకాలను పల్లె పల్లెకు చేరవేస్తూ, పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని, రాబోయే ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సేన జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎర్ర రాధిక, జిల్లా గౌరవ అధ్యక్షులు ఏపూరి యాకన్న, జిల్లా ప్రచార కార్యదర్శి గుండెబోయిన వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శి వల్లాల ఖాజా, తుంగతుర్తి మండల అధ్యక్షులు కొమ్ము అంజి తదితరులు పాల్గొన్నారు.



# అందాలు ఆరబోస్తున్న ఉప్పెన బ్యూటీ!




# హైదరాబాద్ నేపథ్యంలో అనన్యా పాండే కొత్త సినిమా..

## 'చాంద్ మేరా దిల్' టీజర్ రిలీజ్

బాలీవుడ్ యువ నటి అనన్యా పాండే, 'కిల్' సినిమాతో మెప్పించిన లక్ష్య జంటగా నటిస్తున్న కొత్త సినిమా 'చాంద్ మేరా దిల్'. ఈ సినిమా మే 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. హైదరాబాద్ నేపథ్యంలో రాబోతున్న ఈ టీజర్ చూస్తుంటే.. ఇదొక స్వచ్ఛమైన క్యాంపస్ లవ్ స్టోరీ అని అర్థమవుతోంది. ముఖ్యంగా ఇంజనీరింగ్ కాలేజీలో ఆరవ్, చాందిని అనే ఇద్దరు విద్యార్థుల మధ్య మొదలైన ప్రేమ, ఆ తర్వాత వారి జీవితాల్లో ఎదురైన మలుపులు, బాధాకరమైన సంఘటనలను ఈ సినిమాలో చాలా ఎమోషనల్‌గా చూపించబోతున్నారు.మరో విశేషమేమిటంటే, ఈ సినిమా షూటింగ్ ఎక్కువ భాగం హైదరాబాద్‌లోనే జరిగింది, ఇది తెలుగు ప్రేక్షకులకు సినిమాపై మరింత ఆసక్తిని కలిగిస్తోంది. సచిన్–జిగర్ అందించిన మ్యూజిక్ సినిమాకు పెద్ద ప్లస్ కానుంది. నిజానికి ఈ సినిమా ఏప్రిల్‌లోనే రిలీజ్ కావాల్సి ఉంది, కానీ కొన్ని కారణాల వల్ల వాయిదా వేసి, ఇప్పుడు మే 22న థియేటర్లలోకి తీసుకురాబోతున్నారు.

# అట్లీ, అల్లు అర్జున్ మూవీ పోస్టర్ విడుదల




అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. 'ఎఎ22ఎక్స్ 6'గా ఇది ప్రచారంలో ఉంది. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను చిత్రబృందం పంచుకుంది. అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం దీని టైటిల్‌ను ప్రకటించనున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని తెలుపుతూ టీమ్ పంచుకున్న పోస్టర్ అందరిలో ఆసక్తి కలిగించింది. సాధారణంగా టైటిల్ ప్రకటన అంటే హీరో లుక్‌కు సంబంధించిన పోస్టర్‌ను పంచుకుంటారు. కానీ టీమ్ మాత్రం జంతువు పంజా ఉన్న పోస్టర్‌ను షేర్ చేసింది. దీంతో ఈ సినిమా థీమ్‌పై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. అట్లీ ఏం ప్లాన్ చేస్తున్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు. పునర్జన్మల కాన్సెప్ట్‌తో ముడిపడి ఉండే సైన్స్‌ఫిక్షన్ మూవీగా ఇది ముస్తాబవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇందులో అల్లు అర్జున్ పాత్ర మూడు కోణాల్లో సాగుతుందని సమాచారం. మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ వినియోగంతో పాటు... విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్దపీట వేస్తూ ఈ సినిమాని భారీస్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఇందులో ముగ్గురు కథానాయికలు ఉన్నట్లు తెలుస్తోంది. వారిలో దీపికా పదుకొణె పేరు ఇప్పటికే ఖరారైంది.

# ఆ ప్రేమను ఎప్పటికీ మర్చిపోలేను..

## నాకు నేనే సర్‌ప్రైజ్ అవ్వడం ఇష్టం అంటున్న మృణాల్

బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్లతో అలరిస్తున్న అడివి శేష్ పాన్-ఇండియా యాక్షన్-రొమాంటిక్ థ్రిల్లర్ 'డెకాయిట్'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రంతో షానియల్ డియో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. శేష్ సరసన మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటించారు. అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషించారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో ఈ చిత్రాన్ని సుప్రియ యార్లగడ్డ నిర్మించగా, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాటీజర్ ట్రైలర్ పాటలు సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. డెకాయిట్ ఏప్రిల్ 10న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ మృణాల్ ఠాకూర్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.డెకాయిట్ లో చేసిన సరస్వతి క్యారెక్టర్ చాలా డిఫికల్ట్. అయితే మేకర్స్ ఆ క్యారెక్టర్‌ను యాక్టర్‌కు సులభంగా అర్థమయ్యేలా తీర్చిదిద్దారు. ఒక యాక్టర్‌కు ఛాలెంజ్ ఉన్న క్యారెక్టర్ చేయడం ఎప్పుడూ ఆనందాన్ని ఇస్తుంది. సరస్వతి క్యారెక్టర్ చేయడం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చింది. ఈ క్యారెక్టర్‌ను చాలా ఎంజాయ్ చేస్తూ చేశాను. నా కెరీర్‌లో ఇది చాలా డిఫరెంట్ రోల్. ఇప్పటివరకు నేను చేయని కొత్త జానర్ ఇది. తప్పకుండా ఈ క్యారెక్టర్ అందరికీ నచ్చుతుందని నమ్ముతున్నాను. ఈ సినిమాలో కొన్ని స్టంట్స్ కూడా చేశాను. చేజింగ్ సన్నివేశాలు, డ్రైవింగ్ సీన్స్ చాలా ఎంజాయ్ చేశాను.సీతారామం, హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ చిత్రాలతో తెలుగు ఆడియన్స్ నన్ను ఒక తెలుగు అమ్మాయి లాగా అంగీకరించారు. వారి ప్రేమాభిమానాలు ఎప్పటికీ మర్చిపోలేను. మంచి పాత్రలు చేస్తాననే నమ్మకం వారికి ఉంది. సరస్వతి పాత్ర కూడా అందర్నీ ఆకట్టుకుంటుంది. నాకు ఎప్పుడూ ఎక్స్‌పెరిమెంట్ చేయాలని ఉంటుంది. అలాగే నాకు నేనే సర్ప్రైజ్ అవ్వడం ఇష్టం. అలాంటి అవకాశం ఇచ్చిన సినిమా ఇది. నాకు కొత్త ఎమోషన్స్ ఉన్న సినిమాలు చేయాలనిపిస్తుంది. ఇప్పటివరకు చేయని క్యారెక్టర్లు చేయాలనే తపన ఉంటుంది. డెకాయిట్ కూడా అలాంటి కొత్త జానర్ సినిమా అని చెప్పుకొచ్చింది మృణాల్.



# ప్రభాస్‌తో ఆదిత్య ధర్ మూవీ



'ధురంధర్ 2' ఘన విజయం తర్వాత దర్శకుడు ఆదిత్య ధర్ పేరు ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించి, రికార్డుల సునామి సృష్టించడంతో ఆయన తదుపరి ప్రాజెక్ట్‌పై ఆసక్తి మరింత పెరిగింది. తాజా సమాచారం ప్రకారం, ఆదిత్య ధర్ ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుడుతున్నారని తెలుస్తోంది.టాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీలను కలిపి పాన్ ఇండియా స్థాయిలో ఇండియన్ సినిమాను షేక్ చేసేలా ఓ మల్టీస్టారర్‌ను తెరకెక్కించాలనే ఆలోచనలో ఉన్నారట. ఆ చిత్రంలో ప్రభాస్,సూర్య కలిసి నటించబోతున్నారని బాలీవుడ్ సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్ట్ హై వోల్టేజ్ మాస్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండబోతోందని టాక్. ఇద్దరు స్టార్ హీరోలు కావడంతో వారి పాత్రలకు సమాన ప్రాధాన్యం ఉండేలా పవర్‌ఫుల్ క్యారెక్టర్స్‌ను రూపొందిస్తున్నారని సమాచారం. కథ కూడా పాన్ ఇండియా రేంజ్‌లో ఉండి, దేశ విదేశాల్లోని పలు ఇంటర్నేషనల్ లొకేషన్స్‌లో షూటింగ్ ఎలాన్ చేస్తున్నారట.ప్రభాస్‌కు ఉన్న పాన్ ఇండియా మార్కెట్, సూర్యకు ఉన్న నటనా ప్రతిభ ఈ రెండు కలిస్తే బాక్సాఫీస్ వద్ద భారీ సంచలనం ఖాయం అని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లు, ఎమోషనల్ డ్రామా మధ్య మంచి బ్యాలెన్స్ ఉండేలా స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారట. అయితే ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ ఈ వార్తలు సోషల్ మీడియా, సినీ వర్గాల్లో వైరల్ అవుతూ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. ప్రభాస్, సూర్య కాంబినేషన్ నిజమైతే ఇది ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక క్రేజీ ప్రాజెక్ట్‌గా నిలుస్తుందని ఫ్యాన్స్ ఇప్పటికే అంచనాలు పెంచుకుంటున్నారు. ఇక అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందో చూడాలి.

Published and Owned By Katta Hima Pavani Published at H.No:4-8-301/34SP, Sathya Nagar Colony, Hayath Nagar, Ranga Reddy, Telangana-501505. Printed at Smilys Online 6-7-48, Vanasthalipuram Shopping Complex, Ranga Reddy District, Telangana-500070, Editor: Katta Hima Pavani, PRGI NO: TGTEL/25/A0471, Phone: 94920 33365